నవతెలంగాణ
నల్లగొండ
1
శుక్రవారం జనవరి 12, 2024 www.navatelangana.com

అబ్బగోని రమేష్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-నల్గొండ టౌన్

నల్లగొండ మున్సిపల్ నూతనంగా ఇంచార్జ్ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన అబ్బగోని రమేష్‌గౌడ్‌ను తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ ఛాంబర్‌లో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం చేశారు. సన్మానం చేసిన వారిలో జిల్లా అధ్యక్షులు నిమ్మ చెట్ల వెంకటయ్య, కార్యదర్శి తిరుగుడు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పురం రాంబాబు, డివిజన్ అధ్యక్షులు మహ్మద్ పర్వేజ్ ఉన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-చిట్యాలటౌన్

కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అని నకిరేకల్ శాసనసభ్యులు,వేముల వీరేశం గురువారం నాడు చిట్యాల మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 73 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను, ఎమ్మెల్యే వేముల వీరేశం గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కల్యాణ లక్ష్మీ షాదీముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్య వివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జెడ్‌పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జడల పూలమ్మ చిన్న మల్లయ్య ,తహసీల్దార్ దశరథ నాయక్ పాల్గొన్నారు.

ఎవరి వైపు మొగ్గు..?

నల్గొండ టికెట్‌పై ఇద్దరు నేతల గురి..!





నవతెలంగాణ-నల్గొండటౌన్

రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఉత్సాహంలో ఉన్న కాంగ్రెస్ లో పార్లమెంటు ఎన్నికల ఊపు కనిపిస్తోంది. మరి కొద్ది నెలల్లోనే జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో టికెట్ కోసం నాయకులు అపుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ, భువనగిరి లోక్ సభానియోజకవర్గాలు ఉన్నాయి. 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఈ రెండు చోట్లా కాంగ్రెస్ విజయం సాధించింది. నల్గొండ నుంచి ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీలుగా గెలిచి పార్లమెంటులో అడుగు పెట్టారు. ఈ ఏడాది ఏప్రిల్ మే నెల్లలో జరగనున్న ఎన్నికల్లో తమ సిట్టింగ్ స్థానాలను నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ నాయకత్వం సైతం గట్టి అభ్యర్థుల వెదుకులాటలో ఉంది.

నల్గొండ టికెట్ పై ఇద్దరు నేతల గురి..

నల్గొండ ఎంపీ టికెట్ కు కుందూరు రఘువీర్ రెడ్డితో పాటు, పటేల్ రమేష్ రెడ్డి పోటీలో ఉన్నారు. రాష్ట్ర శాసన సభకు జరిగిన ఎన్నికల సమయంలో కొందరు ఆశావాహులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వలేని పరిస్థితుల్లో వివిధ హామీలు ఇచ్చారు. వాటిలో ఎంపీ టికెట్ల హామీ కూడా ఒకటి. శాసన సభ ఎన్నికల నామినేషన్ల దాఖలు చివరి రోజు వరకూ టికెట్ కోసం ప్రయత్నించిన సూర్యాపేట కాంగ్రెస్ నేత పటేల్ రమేష్ రెడ్డిని టికెట్ పోటీ నుంచి తప్పించేందుకు, అప్పటికే ఫార్వర్డ్ బ్లాక్ తరపున వేసిన నామినేషన్ ను విత్ డ్రా చేయించేందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంటాలు పడి, రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. శాసన సభ ఎన్నికల బరినుంచి తప్పుకుంటే పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ లోక్ సభా నియోజకవర్గం నుంచి పార్టీ టికెట్ ఇచ్చి పోటీకి పెడతామన్నది ఆ హామీ సారాంశం. రాత పూర్వక భరోసా లభించడంతో పటేల్ రమేష్ రెడ్డి తన నామినేషన్ విత్ డ్రా చేసుకుని, సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తరపున ప్రచారంలో కూడా పాల్గొన్నారు. రాత పూర్వక హామీ ఇచ్చిన వారిలో అప్పటి నల్గొండ ఎంపీగా ఉండిన ప్రస్తుత రాష్ట్ర మంత్రి ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు. రాష్ట్ర సీఎం, టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి దగ్గరి అనుచరుడైన పటేల్ రమేష్ రెడ్డికి ఇచ్చిన హామీని ఇపుడు కాంగ్రెస్ నాయకత్వం నిలబెట్టుకోవాల్సి ఉంది. ఈ లెక్కన నల్గొండ ఎంపీ టికెట్ పటేల్ రమేష్ రెడ్డికి ఇవ్వాల్సి ఉంది. కానీ, టికెట్ రేసులోకి మరో నాయకుడు కూడా వచ్చారు.

టికెట్ ప్రయత్నాల్లో రఘువీర్ రెడ్డి..

పార్టీ నాయకత్వం ఇచ్చిన రాతపూర్వక హామీపై పటేల్ రమేష్ రెడ్డి భరోసాతో ఉన్నారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి సైతం నల్గొండ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నాల్లో ఉన్నారు. శాసన సభ ఎన్నికల సమయంలోనే ఆయన మిర్యాలగూడ ఎమ్మెల్యే టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారం ఒకే కుటుంబంలో ఇద్దరికి టికెట్ ఇవ్వడం కుదరని కారణంగా రఘువీర్ రెడ్డిని పక్కన పెట్టి మిర్యాలగూడలో బత్తుల లక్ష్మారెడ్డికి టికెట్ ఇచ్చారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో జానారెడ్డి పక్కకు తప్పుకోవడంతో ఆయన రెండో తనయుడు కుందూరు జైవీర్ రెడ్డికి టికెట్ కేటాయించగా, ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాగా, రఘువీర్ రెడ్డికి ఎంపీ టికెట్ హామీ ఇవ్వడం ద్వారానే ఎమ్మెల్యే టికెట్ రేసు నుంచి పక్కకు తప్పించారన్న అభిప్రాయం కూడా ఉంది.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఊపు మీదున్న సమయంలో వస్తున్న పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు సునాయాసం అవుతుందన్న విశ్వాసంతో ఎంపీ టికెట్ కోసం పోటీ పెరిగిందంటున్నారు. నల్గొండ లోక్ సభా నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరు కాంగ్రెస్ చేతిలోఉండగా, ఒక్క సూర్యాపేట మాత్రమే బీఆర్ఎస్ ఖాతాలో ఉంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచిన అన్ని సెగ్మెంట్లలో శాసన సభ ఎన్నికల్లో 50వేల పైచిలుకు మెజారిటీ సాధించారు. స్వల్ప కాల తేడాతో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇది విజయానికి దోహదపడుతుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. కుందూరు రఘువీర్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఒకరు దగ్గరి అనుచరుడు, మరొకరు సన్నిహిత మిత్రుడు కాడంతో పటేల్ రమేష్ రెడ్డి, రఘువీర్ రెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి ఎవరి వైపు మొగ్గు చూపుతారు..? ఎవరిని నల్గొండ ఎంపీ టికెట్ వరిస్తుంది..? అన్న అంశాలు ఆసక్తిగొల్పుతున్నాయి.

రక్తదానం ప్రాణదానంతో సమానం



- ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి

నవతెలంగాణ-నల్గొండటౌన్

రక్తదానం ప్రాణదానంతో సమానమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ కాలనీలో నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రోగులకు అత్యవసర సమయాల్లో రక్తం అందక అనేక మంది మృతి చెందుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో 54 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు గోలి అమరేందర్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, ఐఎంఏ నీలగిరి కార్యదర్శి డాక్టర్ రమేష్, కోశాధికారి ప్రవీణ్, మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎంవి ఎస్ మూర్తి, డాక్టర్లు విశ్వ జ్యోతి, శ్రవణ్, లెనిన్, పుష్ప డానియల్, తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ సభ్యులకు ఘనంగా సన్మానం..



సామాజిక బాధ్యతతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, కార్యదర్శి రమేష్, కోశాధికారి ప్రవీణ్‌లను ల్యాబ్‌టెక్నీషియన్ యూనియన్ ఆధ్వర్యంలో శిబిరంలో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సదానంద శ్రావణ్, మజీద్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఊషయ్య జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్య గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మండల కేంద్రంలో కేక్‌కట్‌చేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేడుకల్లో నాయకులు ఐతరాజు యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి జేరిపోతుల భరత్, సమద్, సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు

నల్లగొండ మున్సిపాలిటీకి జాతీయ, రాష్ట్రస్థాయి ర్యాంకులు

- హర్షం వ్యక్తం చేసిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-నల్గొండటౌన్

స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో నల్గొండ మున్సిపాలిటీ రాష్ట్రంలో మూడు ర్యాంకు, జాతీయస్థాయిలో 92 ర్యాంక్ సాధించింది. గురువారం మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా రిలీజ్ చేసిన స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు 2023లో లక్షకు పైగా జనాభా ఉన్న పట్టణాలలో జాతీయ స్థాయిలో 446 పట్టణాలు పోటీ పడగా నల్గొండ పట్టణానికి 92 ర్యాంకు దక్కింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో 11 పట్టణాలు పోటీ పడగా గ్రేటర్ హైదరాబాద్ పట్టణానికి ఒకటవ స్థానం కరీంనగర్ మున్సిపల్ పట్టణానికి రెండవ స్థానం దక్కించుకోగా నల్లగొండ పట్టణానికి మూడో ర్యాంక్ దక్కింది. నల్లగొండ మున్సిపాలిటీకి రాష్ట్ర, జాతీయ ర్యాంకు రావడం పట్ల మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తంచేస్తూ నల్లగొండ పట్టణం ర్యాంక్ సాధించడంలో సహకరించిన పట్టణ ప్రజలకు, కౌన్సిల్ సభ్యులకు, మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు 11 మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఈ నెల 12న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నల్లగొండ, తిప్పర్తి, చిట్యాల, నార్కట్పల్లి, నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి, కట్టంగూర్, మునుగోడు, గట్టుప్పల్, మాడ్గులపల్లి మండలాల్లో త్రీఫేజ్ విద్యుత్ సరఫరాను నిలిపివేసి సింగిల్ ఫేజ్ విద్యుత్ ఇస్తామని ట్రాన్స్కో ఎస్ఈ చంద్రమోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నార్కట్పల్లి 220/132 కేవీ సబ్ స్టేషన్లో మరమ్మతుల కారణంగా ఆయా మండలాలకు సింగిల్ ఫేజ్ సరఫరా అవుతుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు



నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో పలు మార్లు రాత్రి వేళలో దొంగతనాలు జరగడం, ఆకతాయిలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని నాంపల్లి జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి దృష్టికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సంజీవరావు తీసుకురావడంతో జెడ్పిటిసి తన సొంత ఖర్చులతో పాఠశాలలో 8 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించి గురువారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు పాఠశాల భద్రతతో పాటు విద్యార్థులు కూడా పాఠశాలలో క్రమశిక్షణతో మెలగటానికి ఉపయోగపడతాయని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం పట్ల జెడ్పిటిసికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, త్రివేణి సంగం చైర్మన్ ఈదశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

తమ గ్రామాల్లో మంచినీటి సమస్యలను పరిష్కరించాలంటూ స్థానిక వెంకటాద్రి పాలెం, జంగుతండా గ్రామస్తులు గురువారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రి పాలెం, జంకు తండా గ్రామ పంచాయతీలోని రాజీవ్‌నగర్, జంగాలకాలనీలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఆ ప్రాంతాల్లో సుమారు 1000 కుటుంబాలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందిస్తామని నల్లాలు బిగించినా.. నీళ్లు మాత్రం రావడంలేదని వాపోయారు. తమ గ్రామాలలో నెలకొన్న మంచినీటి సమస్యలను పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని కోరారు.

టైంస్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-హాలియా

స్థానిక టైం పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం నూతన సంవత్సరంలో మొదటి పండుగని దీనిని అందరూ సంస్కృతి సాంప్రదాయాలు విరసిల్లే లాగా జరుపుకోవాలని ఆయన అన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించినటువంటి ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేయడం కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి ఇతర డైరెక్టర్లు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ చేయాలి

- జీఎంపీఎస్ గౌరవ అధ్యక్షులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఏడు ఎనిమిది నెలల క్రితం సబ్సిడీ గొర్రెల కోసం ప్రభుత్వానికి అప్పులు చేసి డీడీలు కట్టిన గొర్రెల పెంపకం దారులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని, లేదంటే కట్టిన డీడీ డబ్బులు వాపసు ఇవ్వాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండా శ్రీశైలం, జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ మన్నెం బిక్షం కోరారు. గురువారం తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందిన సుమారు 60 మంది గొర్రెల పెంపకం దారులు పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్‌కు వినతి పత్రం అందించి మాట్లాడారు. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర నాయకులు కుంటి గొర్ల నాగరాజు, సర్వారం గ్రామ గొర్రెల పెంపకందారులు నాగయ్య, సీనయ్య, యాదయ్య, జానయ్య, యాదగిరి, శంకర్, రాములు, వెంకటయ్య, మల్లయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

చందంపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందంపల్లి గ్రామంలో కడపర్తి గోపాలమిత్ర కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో చూడి నిలవని 30 గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. దూడలకు నట్టల మందు తాగించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ వైద్యులు మహిపాల్ రెడ్డి, సూపర్వైజర్ శ్రీనివాస్, గోపాలమిత్రలు శంభు లింగం యాదవ్, నామ భిక్షం, కిరణ్, ఓఎస్ అఖిల్ పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగరి రామ్మూర్తి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థినిలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాట మధుసూదన్ రెడ్డి, కప్పల యాదయ్య సంధినేని వెంకటేశ్వరరావు, గజ్జల రామకృష్ణ, పున్న అంజనేయులు, నాగేంద్ర ప్రసాద్, జి పద్మ, సుశీల, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మరియానికేతన్ విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-చండూరు

డిసెంబర్‌లో జరిగిన అండర్-14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రైఫిల్ షూటింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థి జె సాయిరాం (7వ తరగతి) ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి సాధించాడు. ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల సాయిరాంను మరియు కోచ్ లు నాని, అన్వేక్, సాయిరాంలను పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమారి, కరెస్పాండెంట్ బాలశౌరి ముత్తు వారిని సన్మానించి అభినందించారు.

లక్పతి నాయక్ సేవలు మరువలేనివి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ విద్యా వ్యవస్థ మనుగడ కొరకు విశేషంగా కృషిచేసిన లక్పతి నాయక్ ప్రజల మనుషులలో ఎల్లప్పుడు జీవించే ఉంటాడని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. లక్పతి నాయక్ మెమోరియల్ ట్రస్ట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిరుపేద విద్యార్థుల విద్యా నైపుణ్యాలు పెంపొందించుటకు కుటుంబ సభ్యులు లకపతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలిపారు. మిర్యాలగూడ త్రిపురారం మండలాల పరిధిలోని పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించి ప్రోత్సాహకాలు ట్రస్టు ద్వారా అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ నాయక్, లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పానుగోతు గోపీనాథ్, సభ్యులు డాకు నాయక్, అజయ్, విజయ్, జీవన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా కళాకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే బాలు నాయక్



నవతెలంగాణ-దేవరకొండ

క్రీడా కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ నూతన సంవత్సర 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అతి త్వరలో క్రీడ స్టేడియం ప్రారంభిస్తామని అన్నారు. అనంతరం దేవరకొండ స్పోర్ట్స్ సభ్యులు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, పి ఏ సి ఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, దేవేందర్ నాయక్, సిరాజ్ ఖాన్, రామ్ సింగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్ల సురేష్, పి జే సామ్సన్, పంతులాల్ నాయక్, లీగల్ అడ్వైజర్, ఉమా మహేష్, రాపోలు నిరంజన్, వైయస్ కరుణాకర్ రాజకుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఐడి ప్రసన్న వంగురు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, డైరెక్టర్ వాసు, భాస్కర్, డాన్స్ మాస్టర్ క్రాంతి, నల్ల నరసింహ, జయరాములు, రాజు, అన్వర్, సతీష్, కళ్యాణ్, జయలక్ష్మి, కవిత, లావణ్య, త్రివేణి, పూర్ణ ,డాన్స్ మాస్టర్ జగన్, కరాటే మాస్టర్ శ్రీను, సత్యం, సీనయ్య, సన్నీ గోవికార్ సురేష్, బాబురావు, క్రీడాకారులు, కళాకారులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్ కాలనీలోని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి నివాసంలో మాజీ మంత్రి జానారెడ్డితో కలిసి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న రోడ్ల అభివృద్ధి పనులను పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో రోడ్లు మరియు గ్రామాల్లో మంజూరై పూర్తి కావలసిన పలు అభివృద్ధి పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారుకు ఈఈ ఖాజాన్ గౌడ్, డిప్యూటీ ఈఈ లు రామాంజనేయులు, గణేష్ కుమార్,ఏ.ఈ లు శ్రీనివాస్,అనిత, యాకుబ్, వెంకట్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్, సాయి ప్రసాద్, సైదులు, వరలక్ష్మి ఉన్నారు.

సాగర్‌ను సందర్శించిన జమ్మూకశ్మీర్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ను గురువారం జమ్మూకాశ్మీర్ మరియు లడక్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి, జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ టస్సి రబస్తాన్ కుటుంబ సమేతంగా సాగర్‌ని సందర్శించారు. సందర్శనలో భాగంగా బుధవారం రాత్రి నాగార్జునసాగర్ చేరుకున్న న్యాయమూర్తి దంపతులు గురువారం నాగార్జున కొండ మ్యూజియాన్ని సందర్శించారు. అనంతరం వారు బుద్ధవనం చేరుకొని బుద్ధ చరిత వనంలోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. ఆపైన మహాస్తుపంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. వీరికి నాగార్జునకొండ చారిత్రక విషయాలను, బుద్ధవనం ప్రత్యేకతలను స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ వివరించారు .ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్, లడక్ ప్రాంతాల నుంచి బౌద్ధ మతస్తులు అధిక సంఖ్యలో నాగార్జునసాగర్ ను సందర్శిస్తుంటారని తాము కూడా బౌద్ధ ఆరాధకులుగా నాగార్జునసాగర్ ను సందర్శించామన్నారు. నాగార్జున కొండా మ్యూజియంలోని పాలరాతి శిల్పాలు, నూతనంగా ఏర్పాటు చేసిన బుద్ధ వనములోని మహాస్థూపం దాని అంతర్భాగంలోని ధ్యాన మందిరం తమను ఎంతగానో ఆకట్టుకుంది అన్నారు. బుద్ధుని బోధనలకు ,ప్రశాంత వాతావరణానికి అనుగుణంగా బుద్ధవనాన్ని నిర్మించారని ఆయన కొనియాడారు. వీరితో పాటు ప్రోటోకాల్ డిప్యూటీ తాసిల్దార్ శరత్చంద్ర, పెద్దవూర మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దండ శ్రీనివాస్ రెడ్డి, బుద్ధవనం సూపర్వైజర్ విష్ణు ,నిడమనూరు కోర్టు సిబ్బంది కాలిక్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | జనవరి 12. 2023 | www.navatelangana.com

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి

• మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-అర్వపల్లి

తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం తుంగతుర్తి నియోజకవర్గం ప్రతినిధి బృందం జిల్లా ప్రధాన కార్యదర్శిమల్లు నాగార్జున రెడ్డి గారి ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ సభ్యులు మందుల సామ్యూల్ కలిసి సమస్యలను వివరించారు. అంతకుముందు వారు ఎమ్మెల్యేను సన్మానించారు.త ఏప్రిల్ నెలలోవడగళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని తుంగతుర్తి నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న ఎస్సారెస్పీ కాలువలను రోడ్లను పూర్తిచేయాలని మెమోరండి అందజేశార్సు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావుపులుసు సత్యం బుర్ర శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్ కందాల శంకర్ రెడ్డి సిపిఎం తిరుమలగిరి మండల కార్యదర్శి ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సంచార జాతుల ఆరాధ్య దైవం అయిన వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్‌లోని ఏర్పాటు చేసిన ఒడ్డె ఓబన్న చిత్రపటానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సిహెచ్ ప్రియాంక, అదనపు కలెక్టర్ ఏ. వెంకట రెడ్డి ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఓబన్న 208 వ జయంతిని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించినట్టు తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటంలో ఒడ్డె ఒబన్న సైన్యాధ్యక్షుడు గా పని చేశారని, సంచార జాతి లో పుట్టిన ఒబాన్న సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వై. మాధవ రెడ్డి, డి డబ్ల్యూటీవో శంకర్, డిఇ ఒ అశోక్, టీఎంహెచ్వో డా. కోటా చలం, వివిధ జిల్లా అధికారులు, సంఘం నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గ్రామీణ ఉపాధిహామీ చట్టరక్షణ కోసం ఉద్యమిస్తాం

• వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మలకలపల్లి రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామీణ ఉపాధిహామీ చట్టరక్షణ కోసం ఉద్యమిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మలకలపల్లి రాములు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి కూలీలకు ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంటు జాబు కార్డు అనుసంధానం ఆధారంగా వేతనాలు చెల్లింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు. పని ప్రదేశాల ను డ్రోన్ యంత్రం ద్వారా పర్యవేక్షణ చేసి ఫొటోలు తీసే పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా గొంతు నులిపే ప్రయత్నం చేస్తుందన్నారు. బడ్జెట్ లో నిధులను పెద్ద ఎత్తున కోత విధించారని విమర్శించారు. . ఉపాధి పనికి పోతే వేతనాలు రావు అనే అభిప్రాయాన్ని కూలీలకు ప్రభుత్వమే కల్పిస్తున్నదని పేర్కొన్నారు.ఈ సంవత్సరం నుండి తప్పనిసరిగా ఆధార్ చెల్లింపులు చేస్తామని అనడం అంటే ఉపాధి కూలీల పొట్ట కొట్టడం



తప్ప మరొకటి కాదని చెప్పారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం ఎలాంటి ఆధారం లేకపోయినా గ్రామ పంచాయతీ ఆఫీసులో పని కోసం దరఖాస్తు పెట్టుకుంటే జాబ్ కార్డు ఇచ్చి పని చూపించాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వాన్నిదని పేర్కొన్నారు. ఆధార్ కార్డు లేదని పేరు మీద జాబు కార్డు రద్దు చేయడం అంటే గ్రామీణ ఉపాధి చట్టం ప్రాథమిక లక్ష్యాలను తుంగలో తొక్కడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఈ ప్రతి పాదన వెనక్కి తీసుకొని పాత పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, కడియం కుమార్, జిల్లా కమిటీ సభ్యులు బుడిగే ధనుంజయ్ గౌడ్, ఆరే రామకృష్ణారెడ్డి, పులసరి వెంకట ముత్యం, జాజిగల్ల ముత్తయ్య, అంజయ్య, ములకలపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అధికారి పైచర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-మునగాల

అనేక అవినీతి అక్రమాలకు పాల్పడు తున్న మండల పంచాయతీ అధికారి భూపాల్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచ్ లు డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం మండల స ర్పంచ్ లు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మునగాల నారాయణ గూడెం సర్పంచ్ లు చిం తకాయల ఉపేందర్, గోపిరెడ్డి వెంకటరె డ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ బి ల్లులు మంజూరు చేసే విషయంలో త మను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.కమిషన్ ఇస్తేనే పనులు ఫాస్ చేస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశా రు.ముడుపులు ఇవ్వందే చెక్కుల జన రేట్ చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చే శారు. ఈ విషయమై పలువురు మార్లు సంబందిత అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. సర్పంచ్ లతో పాటు మండలం లో వివి ధ రకాల పనులు నిర్వహిస్తున్న గుత్తే దారులను కూడా తిప్పలు పెడుతున్నా రని చెప్పారు.బిల్లులు జనరేట్ చేసే వి షయం లో మీరు ఎందుకు కలుగ చేసు కుంటున్నారని ప్రశ్నిస్తే కక్ష పూరింతం గా వ్యవహరిస్తూ తన అనయాయుల చేత ఆర్టీఐ దాఖలు చేయిస్తున్నారని చెప్పారు.గ్రామ పంచాయతీ పనుల తీ ర్మాణ విషయం లో మీరు ఎవరి అను మతి తో తీర్మానం చేశారని తమ హ క్కుల కు భంగం కలిగిస్తీన్నారని ఆరో



పించారు. మండల పంచాయతీ అధికా రి అక్రమాలను ఈ నెల31న జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దృష్టికి తెచ్చినట్లు చెప్పారు. మండలంలో సర్పంచ్ లను గుత్తేదారు లను ప్రజాప్రతి నిధులను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారి పై విజిలెన్సు అధి కారులు విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో కృష్ణనగర్. ఆకుపాముల. నేలమర్రి. తాడు వాయి. కొక్కిరేణి. కోదండరామాపురం సర్పంచ్‌లు వీరంరెడ్డి లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, సోమయ్య, సంజీవ్, బుచ్చమ్మ, రమేష్, మునగాల ఉప సర్పంచ్ ఎల్ వెంకయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మందుల సామెల్ చేతుల మీదుగా నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి నవతెలంగాణ దినపత్రిక వారధిగా పనిచేస్తుందని అన్నారు. పత్రికలు నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని అందులో నవతెలంగాణ పాత్ర ప్రత్యక్షమైందని అన్నారు. నవతెలంగాణ పత్రిక బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తాయి అన్నారు. నవతెలంగాణ పత్రిక ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చేలా కథనాలు రాయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలకు కీలక సూచనలు పత్రికలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, నాయకులు సుంకరి జనార్ధన్, మూల అశోక్ రెడ్డి, జీమ్మీలాల్, తిరుమని యాదగిరి,



కౌన్సిలర్ భాస్కర్ నాయక్, కిష్టు నాయక్, రాపాక సోమేశ్, గాదరబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవానికి ప్రతిష్ట భద్రత

- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-పాలకీడు

ఈనెల 24 నుండి మూడు రోజులపాటు జరగనున్న జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల ప్రాంతాన్ని గురువారం సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు. దర్గాను సందర్శించి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లను చేస్తున్నాము అని తెలిపినారు, సోదరభావం తో కలిసిమెలిసి ఉత్సవం నిర్వహించుకోవాలని కోరినారు. దర్గా, వాహనాల పార్కింగ్ స్థలాలు,ఉత్సవ ప్రాంతంలోకి వచ్చిపోయే మార్గాలు లను ఎస్పీ గారు పరిశీలించారు. ఉత్సవ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం జరుగుతుంది అని అన్నారు. వాహనాలు రద్దీ వల్ల భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేస్తూ, పార్కింగ్ పాయింట్



లు ఏర్పాటు చేయాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా రక్షణ కల్పిస్తూ బందోబస్తు నిర్వహించాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని స్థానిక పోలీసులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్ మీనా, డి.ఎస్.పి ప్రకాష్, సీఐ రామలింగా రెడ్డి, పాలకీడు మండల ఎస్సై లింగయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు..

ఆదర్శ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశా లలో పదవ, ఇంటర్ ద్వితీయ సంవత్సరంపూర్తి చేసుకున్న విద్యార్థులకు గురువారం ఘనంగా వీడ్కోలు సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను విడచి వెళ్తున్న విద్యార్థులు పాఠశాలలోని విద్యార్థులతో, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి ప్రమీల జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పాఠశాలలో నేర్చుకున్న విద్య, క్రమశిక్షణను ఇలాగే కొనసాగిస్తూ భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి, మంచిస్థాయిలలో స్థిరపడాలని, ఎదిగే యువతకు మంచి స్ఫూర్తి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'నీళ్ల పంపకంలో తాడాలెందుకు'

నవతెలంగాణ-మోతే

శ్రీరామ్ సాగర్ నీల పంపకంలో ఇంత తేడాలు ఎందుకని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు గురువారం ఆత్మకూరు మండలం ఏనుబాముల వద్ద గత పాలకుల నుండి సూర్యాపేట నియోజకవర్గం 80 శాతం నీళ్ల వెళితే కోదాడ నియోజకవర్గానికి 20 శాతం నీళ్ల రావడానికి కారణం ఏమిటి అని అధికారులను ప్రశ్నించారు గతంలో ప్రాంతాల పట్ల వివక్షత చూపటం వల్ల ఒక నియోజకవర్గానికి ఒక తీరుగా మరో నియోజకవర్గానికి ఇంకో తీరుగా ప్రవహించేయాన్ని అన్నారు ప్రస్తుతం రెండు నియోజకవర్గాలకు నీటిని సప్లై చేసే గేట్లు పనిచేయటం లేదని ఆయన వాపోయారు అధికారులు పెన్ పహాడ్ సి వేముల ఆత్మకూరు ఎస్ మండలాలకు నియోజకవర్గ ఎమ్మెల్యే చేతుల్లో కీలుబొమ్మగా మారి సూర్యాపేట నియోజకవర్గం ఎక్కువ నీళ్ల తరలిపోయేటట్లు గేట్లు లేపారని ఇక్కడ అర్థం అవుతుందని విమర్శించారు అలా ప్రాంతాల పట్ల వివక్షత కొనసాగించడం వలన పంట పొలాలు ఎండిపోయాయన్నారు కోదాడ నియోజకవర్గంలోని మోతే నడిగూడెం మునగాల మండలాల పొలాలు బీటలుగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు 36 ఎల్ ద్వారా కోదాడ నియోజకవర్గానికి తక్కువ జలాలు సూర్యాపేట మండలాల్లో నీ చి వేముల పెనుపా హాడు ఆత్మకూరు ఎస్ మండలాలకు ఎక్కువ నీళ్ల పారుతున్నాయని గుర్తించామని చెప్పారు గేట్లను పైకి కిందికి జరిపితే తుప్పు పట్టి మరమతులకు లోనయ్యాయని తెలిపారు సత్వరమే గేట్లు బాగు చేయించి లని



అధికారు లను డిమాండ్ చేశారు కోదాడ ఎమ్మెల్యే జోక్యం చేసుకొని మోతే మునగాల నడిగూడెం మండలాలకు శ్రీరామ్ సాగర్ జలాలు అధిక స్థాయిలో వచ్చేటట్లు చూసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు

ప్రజా సమస్యలను గుర్తించడంలో నవతెలంగాణ ముందు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, ప్రజా నాయకుల సమక్షంలో గురువారం నవ తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించడంలో నవతెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు పత్తేపురం సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి వారధిగా పనిచేసేది మీడియానే అని అన్నారు. గ్రంథాలయ చైర్మన్ మోడెపు సురేందర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. అధ్యాపకులు గాదరబోయిన



లింగయ్య మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా తెలియజేసే పత్రిక నవ తెలంగాణ అని ఈ పత్రిక అంచలంచలుగా అభివృద్ధిలో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ నెల్లుట్ల రాజు, అధ్యాపకులు ప్రభాకర్, సైదులు, వీరన్న, వేమన, నాయకులు జిమ్మిలాల్, మల్లేష్, ప్రవీణ్, సోమేష్, నరేందర్, మహమ్మద్ జానీ మరియు నవతెలంగాణ మండల రిపోర్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవకే అంకితం

నవతెలంగాణ-తిరుమలగిరి

తనకు పదవి ఉన్నా లేకపోయినా తాము ఎల్లప్పుడూ ప్రజా సేవలోనే ఉంటామని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్ తెలిపారు గురువారం మీడియాతో మాట్లాడుతూ తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా సంవత్సరం పాటు రైతులకు, వ్యాపారులకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించామని అన్నారు. సంవత్సరం కాలంలో రైతులు వ్యాపారులకు సమన్వయంగా ఉంటూ రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించామని, తాను మార్కెట్ కమిటీ చైర్మెన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మార్కెట్ కుభారీగా ధాన్యం రావడం మద్దతు ధరను కల్పించడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకొచ్చేలా చేసినందుకు రైతులు హర్షాన్ని వ్యక్తం చేశారని వారు అన్నారు, రైతాంగం కోసం సంవత్సర కాలంలో వారికి ఎలాంటి లోటురాకుండా రైతులకు కావలసిన సౌకర్యాలను కల్పించామన్నారు.అలాగే తనను మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకం చేసిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే తనకుస హకరించిన మార్కెట్ డైరక్టర్లు కార్యాలయ సిబ్బంది హమాలి. దడ్వాయ్, స్వీపర్లు, రైతుల,



శ్రేయోభిలాశుల కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు తమకు పదవులు ముఖ్యం కాదనీ ప్రజాసేవలోనే ఉంటామని ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యపై నిరంతరం పోరాటం చేస్తామని చెప్పారు.

27న మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ,వైస్ చైర్మెన్ పుట్టా కిషర్ ల పై 32 మంది కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం పై ఈనెల 27న ఓటింగ్‌ను నిర్వహించనున్నారు. కాగా 27 వ తేదీన ఉదయం 11.00 లకు చైర్మెన్ పై మధ్యాహ్నం ఒంటిగంట కు వైస్ చైర్మెన్ పై ఓటింగ్ ను పెట్టనున్నారు. ఇందుకు గాను పాలక మండలి సభ్యులకు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్ రావు ప్రత్యేక నోటీసులు జారీ చేశారు.

క్రీడా కిట్టులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు అందజేసిన అన్ని రకాల క్రీడా కిట్టులను గ్రామ యువత సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డిలు అన్నారు. ప్రభుత్వం కేటాయించిన క్రికెట్, క్యారం బోర్డ్, వాలీబాల్ వంటి అన్ని రకాల క్రీడల వస్తువులను యువత వినియోగించుకొని ఆటలు ఆడుకోవచ్చని,ఆటలు ముగిసిన వెంటనే సంబంధిత అధికారికి అప్ప చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని జెడ్పి పాఠశాల ఆవరణలో డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మండల విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రవి ఆ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ దశరథ రామారావుతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, అంతరాలు లేని విద్యను అందించాలని దానికై కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని, స్కావెంజర్ల ను నియమించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో అన్ని మౌళిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, జానీ షరీఫ్, భిక్షం , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీవన్ దాస్ పథకం ద్వారా ఓ వృద్ధునికి ప్రాణదానం

యశోద ఆసుపత్రి నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శశికిరణ్

నవతెలంగాణ-సూర్యాపేట

జీవన్ దాస్ పథకం ద్వారా మూత్రపిండ మార్పిడి చేయించుకున్న వృద్ధుడు ఏండ్లపాటు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా జీవిస్తున్నట్లు మలక్ పెట్ యశోద ఆసుపత్రి నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శశికిరణ్, యూనిట్ హెడ్ శ్రీనివాస్ చిదురల తెలిపారు. మూత్రపిండ మార్పిడి చేయించుకున్న రోగి భద్రారెడ్డి తో గురువారం స్థానిక తిరుమల గ్రాండ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామానికి చెందిన భద్రారెడ్డి 2014 లో యశోద ఆసుపత్రికి మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతూ వచ్చినట్లు తెలిపారు.భద్రారెడ్డిని పరీక్షించిన యశోద వైద్యులు ఆయనకు ఏమో డయాలసిస్ చేశారు. ఆయన ఎక్కాట్ పలమనేరి ఎడిమాకు సంబంధించిన సమస్యతో బాధపడుతూ ఇన్ పేషంట్ కేర్ అవసరముండడంతో మూత్రపిండం మార్పిడి చేయించుకోమని యశోద వైద్య బృందం ఆయనకు సూచించగా జీవన్ దాస్ కార్యక్రమం ద్వారా మూత్రపిండాలను దానం చేసే దాతల కోసం ఆయన రిజిస్టర్ చేసుకున్నారు. 2015లో ఆయనకు ఓ దాత ద్వారా మూత్రపిండం లభించగా యశోద వైద్య బృందం అత్యాధునిక విధానాల్లో శస్త్ర చికిత్స చేసి ఆయనకు మూత్రపిండం మార్పిడి చేశారు.నాటి నుంచి నేటి వరకు ఆయన తన దైనందిన కార్యక్రమాలతో పాటు వ్యవసాయం చేసుకుంటూ ఆర్థికంగా ఎంతో మెరుగుపడ్డారనీ వారు వివరించారు. డయాలసిస్ ద్వారా అనేక రకాల ఇబ్బందులు ఉండడంతో ఇలాంటి స్థితిలో ఉన్న



రోగులకు కిడ్నీ మార్పిడి చేయడం చాలా మంచి చికిత్స అని దీంతో రోగులు పునర్జన్మ పొంది పూర్వంలా సాధారణమైన ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందుతారని అందుకు ఉదాహరణ భద్రారెడ్డి అని వారు స్పష్టంచేశారు. యశోద ఆసుపత్రి ఇలాంటి రోగులకు ఇప్పుడు అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన చికిత్స తక్కువ ఖర్చులో అందుబాటులో ఉంచిందన్నారు. యశోద ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు యశోద ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యధికమైన వైద్య సేవలకు ఈ కేసు చక్కటి ఉదాహరణ అన్నారు. హైదరాబాద్ మలక్పేట యశోద ఆసుపత్రిలో మాత్రమే కాకుండా యశోద ఆసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యధిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నిపుణులైన యశోద వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్ట తరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో రోగి భద్రారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ ఏ వాసు కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులు అందరికీ చేరుకోవాలనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత భారత్ సంకల్ప యాత్ర చేపట్టారని కేంద్ర ప్రభుత్వ సీనియర్ ఆర్థిక సలహాదారు రవీంద్ర కుమార్ జెన తెలిపారు. గురువారం నేరేడుచర్ల చేరుకున్న వికసిత భారత సంకల్ప యాత్ర సమావేశాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకుల ద్వారా వివిధ సామాజిక భద్రత పథకాలతో పాటు, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగప డతాయని అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారు లబ్ధి పొందాలని కోరారు.కేంద్ర సమాచార, ప్రసార మంత్రత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి



కోటేశ్వర రావు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ, నాబార్డు జిల్లా డీఎం ఎన్.సత్యనారాయణ, ఎస్బీఐ మేనేజర్ ఫణి కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రోగ్రామ్ మేనేజర్ రత్తయ్య ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు ఆర్థిక కేంద్రం మేనేజర్ జగదీశ్వర్, వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ నాగిని, కౌన్సిలర్ భానోతు లలిత మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి హెచ్ఎమ్ బట్టు మధు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కోదాడరూరల్

సంక్రాంతి పండుగ సందర్భ ంగా మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ద్వారకు ంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థులు ముగ్గులు వేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ లింగారెడ్డి , ఉపాధ్యాయులు పవన్ కుమార్, ఎస్ జ్యోతి, కే వెంకటేశ్వర్లు ,ఎం శైలజ, పి సునీత, వి శ్రీనివాస్, కే సైదులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అన్నదానం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అర్ధాకలితో పస్తులు ఉంటున్న పేద ప్రజలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని సుధాకర్ పివిసి అధినేత మీలా వాసుదేవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద బుడ్డా మంగయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారులు బుద్ధ శ్రవణ్ కుమార్, శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ స్వాతంత్ర వచ్చి 80 సంవత్సరాలైనా ఇంకా ఎంతోమంది పేద ప్రజలు పిరికెడు అన్నం కొరకు అల్లాడుతున్నారని తెలిపారు. అమావాస్య పురస్కరించుకొని పేద ప్రజలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అన్ని దానముల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని, ఇలాంటి కార్యక్రమాలకు నా వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ బాధ్యులు తోనుపునూరి సంతోష్, రాచకొండ శ్రీనివాస్, గుండా సుధా మాధురి, మిట్టపల్లి రమేశ్, గుండా ఉపేందర్, వంగవీటి రమేష్, పసుమర్తి కృష్ణమూర్తి , మిరియాల వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో విద్యార్థులదే కీలకపాత్ర

నవతెలంగాణ-కోదాడరూరల్



నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర అని పట్టణ సీఐ రాము అన్నా రు. గురు వారం పట్టణంలోని న్యూ విజన్ పాఠశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్య టనలో భాగంగా పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే చదువు పట్ల ఆసక్తి పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చెడు అలవాట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు పోలీస్ స్టేషన్ లో గల లాకప్, రికార్డు, రైటర్, స్టేషన్ ఎస్ హెచ్ ఓ గదులను పరిశీలించారు. పోలీసుల విధులను అడిగి తెలుసుకున్నారు.

బాధితులకు అండగా వుంటాము ఎమ్మెల్యే పద్మావతి

నవతెలంగాణ-మునగాల

ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన బాధితులకు అండగా ఉంటానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను గురువారం పరా మర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా వుంటానని భరోసా ఇచ్చారు. కలకోవ గ్రామానికి చెందిన సుమారు 20 మంది మహిళలు మిర్చి పనుల కోసం ట్రాకర్ పై జగన్నాధపురం వెళ్ళారు. పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వస్తున్న సమయంలో అదుపు తప్పి ట్రాకర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో16 మంది మహిళా కూలీలకు తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్‌ను సందర్శించి బాధితులను పరామర్శించి ప్రమాదానికి గలకారణాలను అడిగి తెలుసుకు న్నారు. బాధితలకు మెరుగైన వైద్య చి కిత్సలు అందించాలని వైద్యికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మున గాల ఎంపిపి యలక బిందు నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, అప్పారావు, కుడుముల వీరయ్య, పనస శంకర్, విజయ్, చిర్రా శ్రీనివాస్, రవి, పాల్గొన్నారు.

ఆట వస్తువుల పంపిణీ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని రామన్నగూడెం గ్రామంలోలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధులు స్వర్గీయ లివజ్జె లక్ష్మినర్సు జ్ఞాపకార్థం మనవడు వజ్జె అభిజిత్ సాయివాళ్ళ ప్రాథమిక పాఠశాలలో 10 వేల రూపాయలయ విలువగల ఆట వస్తువులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు, సీపీఐ(ఎం)మండల కార్యదర్శి, శ్రీనివాస్, వీరయ్య యాదవ్ స్వప్న గ్రామసర్పంచ్ రమావతి పిరమ్మ శ్రీను నాయక్, ఉప సర్పంచ్ సుధాకర్,గ్రామ శాఖ అధ్యక్షులు మధు, వెంకటయ్య, పులిచెర్ల ధనమ్మ, నరహరి,సైదులు ,రమావత్ భీముడు నాయక్ పాల్గొన్నారు.

శ్రీమత్స్యగిరి ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండల పరిధిలోని వెంకటాపురం శ్రీ మత్స్యగిరి దేవస్థాన హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ భువనగిరి డివిజన్ పరిశీలకులు బి. సుమతి పర్యవేక్షణలో గురువారం జరిగింది. భక్తులు సమర్పించిన కానుకల హుండీ విప్పి లెక్కించగా 3 నెలల 14 రోజులకుకు గాను 11,84,898 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో దేవస్థానం అర్చకులు, సిబ్బంది, కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్స్ వీరేందర్ రెడ్డి, లాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

దండుమల్కాపురంలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో జిల్లా మండల పరిషత్ పాఠశాలల బాల బాలికలకు దివీస్ ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ జయంతి కుమార్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా దండు మల్కాపురం ఎంపిటిసి చిట్టెంపల్లి శ్రీనివాసరావు సర్పంచ్ ఎలువర్తి యాదగిరి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న దివీస్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..అనంతరం 336 మంది బాలబాలికలకు బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ ఎస్ఎంసి చైర్మెన్ సిహెచ్ జంగయ్య పాఠశాల ప్రధానోపధ్యాయులు పి.నరసింహ రెడ్డి,శ్రీనివాస్, దివీస్ సిఎస్ఆర్ ఇన్‌చార్జివల్లూరి వెంకటరాజు,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



గత ప్రభుత్వంలో మంజూరు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను వెంటేనే లబ్దిదారులకు పంపిణీచేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ అంజి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం ఏర్పడి నెల రోజులకు పైన అయినా ఇంకా చెక్కుల పంపిణీ ఆలస్యం చేస్తున్నారని బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ ,పురపాలక సంఘ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రెటరీ రచ్చ శ్రీనివాస్ రెడ్డి బర్రె రమేష్ మాజీ కౌన్సిలర్ తాడేం రాజశేఖర్ నక్కల చిరంజీవి యాదవ్,అంజద్, కాజం, నిలిగొండ శివకుమార్, సిరిపంగా సుభాష్, నాకోటి నగేష్, సున్నం వెంకటేష్, ఇస్మాయిల్, పట్టణ యువజన అధ్యక్షుడు పెంట నితీష్, ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, ఇండ్ల శీను, శివకుమార్, అజయ్‌లు పాల్గొన్నారు.

మంత్రి వెంకట్ రెడ్డిని పరామర్శించిన నగేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇటీవల స్వల్ప అనారోగ్యంతో హైదరాబాదులో ఆసుపత్రిలోచేరి చికిత్స పొందిన అనంతరం ఇంటికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆయననివాసంలో గురువారం ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పూల బొకే అందజేశారు. త్వరగా కోలుకొని ప్రభుత్వ వ్యవహారాల్లో ప్రజాసేవలో పాల్గొనాలని డాక్టర్ కుడుదుల నగేష్ కోరారు.

నూతన సభ్యత్వాలకు దరఖాస్తులు చేసుకోండి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల కేంద్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో నూతనంగా సభ్యత్వాలు నమోదు చేసుకునేందుకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఆ సంఘం చైర్మన్ జక్కిడి జంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 12 నుండి ఫిబ్రవరి 5 వరకు వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో దరఖాస్తులు తీసుకోబడతాయన్నారు.సహకార సంఘ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు సహకార సంఘ సిబ్బందితో సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల సామగ్రి అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, రాంపూర్ తండా గల ప్రభుత్వ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులకు పాఠశాల సామగ్రిని అందజేసినట్లు రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు పక్కిర్ కొండల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా తిరునగిరి రంగయ్య మాజి గవర్నర్, డా ఎంపల్ల బుచ్చిరెడ్డి చైర్మెన్, మెంబర్‌షిప్ ఎక్సేటెన్షన్ జోన్ 2, డాక్టర్ పద్మజ సంతాన సాఫల్య కేంద్రం, హబ్సిగూడ హైదరాబాద్, భువనగిరి అల్లె నరేష్, సాయి తేజ ఫర్నిచర్స్ భువనగిరి, సౌజన్యంతో రూ.18,500 విలువ అహుజా సౌండ్ బాక్స్, రూ. 37500 విలువ గల స్పోర్ట్స్ కిట్స్, రూ.25000 విలువ గల సిమెంట్ బెంచెస్, రూ.4500 విలువ గల పది ప్లాస్టిక్ చైర్స్, రూ. 5500 విలువ గల అల్మారాలను విద్యాలయ ప్రిన్సిపల్ అనిత కు అందజేశారు. అనంతరం డాక్టర్ తిరునగిరి రంగయ్య మాట్లాడుతూ సమాజ సేవలో రోటరీ క్లబ్ సేవలు ముందున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కలకొండ నిమ్మయ్య అసిస్టెంట్ గవర్నర్, పకీరు కొండల్ రెడ్డి అధ్యక్షులు, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి చైర్మన్, రోటరీ ఫౌండేషన్ జోన్ 2, కోశాధికారి గుమ్ముల మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయ బృందం,పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు చైర్మన్ దాచేపల్లి ప్రకాశ్ ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండలానికి చెందిన కర్నాటి రవి, ధనుంజయ ఇద్దరు దివ్యాంగులతోపాటు వారి బాబాయ్ హనుమంతు పుట్టు గుడ్డి వ్యక్తితో కుటుంబం బాధపడుతున్న విషయం తెలుసుకుని గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల విలువైన క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులను వారి కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ దాచేపల్లి ప్రకాశ్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులను చూసి చాలా బాధ కలిగిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ట్రెజరర్ జగన్నాథ్, ఉపాధ్యక్షులు అత్తార్‌పాషా, డీసీ సభ్యులు గోశిక కరుణాకర్, నాంపల్లి రమేశ్, వెంకటేశం, గోవర్ధన్‌రెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాలింతలకు సన్మానం

నవతెలంగాణ-వలిగొండరూరల్

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో- బేటి పడావో కార్యక్రమంలో భాగంగా భేటీ జన్మతోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో గురువారం అరూర్ పల్లె దవఖానాలో ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులను సత్కరించడం జరిగింది. బాలింతలకు చీరలు, పుట్టిన ఆడపిల్లలకు ఫ్రాకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, డి హెచ్ ఈ డబ్ల్యూ భార్గవి, సుమలత, హెల్త్ అసిస్టెంట్లు శోభారాణి, సంధ్య అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నేడు మొరిగాడు యాదగిరి వర్ధంతి సభ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవో భవనంలో అమరజీవి మోరిగాడి యాదగిరి వర్ధంతి సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఆలేరు పట్టణ కమిటీ సభ్యులు, మండల సభ్యుల హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి, ఎంఏ ఇక్బాల్ గురువారం ఒక ప్రకటనలో కోరారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

నల్లగొండ జిల్లా గట్టుపల్ మండల కేంద్రానికి చెందిన కర్నాటి రవి కర్నాటి ధనుంజయ ఇద్దరూ దివ్యాంగులు.వారితోపాటు బాబాయ్ కర్నాటి హనుమంతు కూడ పుట్టి గుడ్డి బాధపడుతున్నారని విషయం తెలుసుకొని చౌటుప్పల్ లయన్స్‌క్లబ్ చైర్మెన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా గురువారం గట్టుపల్ గ్రామానికి వెళ్లి పదివేల ఆర్థిక సాయం తో పాటు నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు దాచేపల్లి ప్రకాష్ గుప్తా, తిరందాసు జగన్నాథ్ ఉపాధ్యక్షులు అత్తర్ పాషా డిసి సభ్యులు గోశిక కరుణాకర్,నాంపల్లి రమేష్,కాసుల వెంకటేశం, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,కామిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- అభయ హస్తం డబ్బులు వెంటనే విడుదల చేయాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి

నవతెలంగాణ-భువనగిరి



ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వాళ్ళందరికీ అమలు చేయాలని అభయ హస్తం డబ్బులు వెంటనే మంజూరు చేయాలని ఐద్వా రాష్ట్రప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లా కేంద్రంలో ఐద్వా భవనంలో అవ్వారి రామేశ్వరి అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభయ హస్తం పథకంలో రూ. 600 కోట్లు ఎల్ఐసి సంస్థలో ఉన్నవి వెంటనే విడుదల చేసి ప్రతి పొదుపు సభ్యురాలు ఖాతాలో వెయ్యాలని డిమాండ్ చేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్క సభ్యురాలి ఎకౌంటు వివరాలు సేకరించి వేస్తామని చెప్పింది కానీ వేయలేదన్నారు. ఈ ప్రభుత్వం వెంటనే వేయాలని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు, పెన్షన్స్ రాని పరిస్థితి వారికి వెంటనే మంజూరు చేయాలని కేరళ తరహాలో ప్రతి రేషన్ షాప్ లో 14 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలని కోరారు అలాగే బెల్టు షాపులను ఎత్తివేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం 2024లో జరిగే లోకసభ ఎన్నికల్లో 33శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతాన్ని రాజకీయ లబ్ది కోసం ఉపయోగించుకుంటున్నారని ఇది ఎంతవరకు సమంజసమన్నారు.మోడీ అయోధ్యలో ఒక బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూశ్రీ బలరాముని నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా విశ్వవ్యాప్తంగా కోట్లాది ఇండ్లలో దీపోత్సవ పండగ జరగాలని అయోధ్యలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రజలు ఒకవైపు పేదరికంతో, ఆకలితో, నిరుద్యోగంతో మగ్గుతుంటే మరోవైపు మహిళల భద్రతకు తూట్లు పొడుస్తూ మత రాజకీయాల చుట్టూ తిరుగుతూ 2024 ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. బిజెపిని ఓడించాలని మహిళలకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ఐద్వా సభ్యత్వం సందర్భంగా మహిళల్లోకి వెళ్లి ఉపాధి హామీ, పొదుపు గ్రూపుల పైన, రేషన్ కార్డుల పైన సర్వేలు చేసి అధికారులకు పత్రాలు ఇస్తామని , అవి పరిష్కారం కానీ ఎడల పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి కల్లూరు నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు భక్తుల జయమ్మ, ఐద్వా నాయకురాలు జయమ్మ, లక్ష్మి, లావణ్య, సునీత పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలు


చౌటుప్పల్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలు, గ్రీన్‌గ్రోవ్ పాఠశాల, కృష్ణవేణి హైస్కూల్‌లలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం బోగి, సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. గొబ్బెమ్మలు, పిడకలు, కట్టెలువేసి బోగి మంటలు వెలిగించారు. చిన్నారులకు బోగి పండ్లు పోశారు. హరిదాసులు, గంగిరెద్దుల వాళ్ల వేషధారణతో విచ్చేసిన విద్యార్థులు అందరిని ఆకట్టుకున్నారు. తీరొక్క రంగులతో చక్కటి రంగవల్లులు తీర్చిదిద్దారు. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేశారు. విద్యార్థినులకు ముగ్గులపోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, గ్రీన్‌గ్రోవ్ పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ గుత్తా కవితగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చందన, వైస్ ప్రిన్సిపాల్ వి.రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి

శాంతినికేతన్ లో సంబరాలు

భూదాణపోచంపల్లి : పురపాలక కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.భోగి పండుగ బొబ్బమ్మలు భోగి మంటలు తో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్రాంతి ప్రత్యేకగ.. హరిదాసు వేషధారణలో చిన్నారులు రిత్విక్.. సహర్ష్... యక్షిత్ వేషధారణ పలువురినిఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినిలు రంగురంగుల గాలిపటాలను ఉల్లాసంగా ఉత్సాహంగా ఎగరవేశారు. ముగ్గుల అనంతరం విద్యార్థినిలు రంగురంగులతో వివిధ రూపాలతో ముగ్గులను వేశారు.గెలుపొందిన వారికి పాఠశాల ఎడ్ల.తిరుమల్ రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులు ఐకమత్యంగా తెలుగు ప్రజల సంప్రదాయానికి ప్రతీకైనా భోగి సంక్రాంతిని ఆనందంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం శ్యామల సుధా లలిత . శారద. సంధ్య రవళి సునీత .సంతోష అంకిత మౌనిక పాల్గొన్నారు.


భువనగిరి

జీనియస్ పాఠశాలలో సంబరాలు

భువనగిరి : జీనియస్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారుఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని చుక్కల ముగ్గులు వేసి వాటికి వివిధ రంగులలో అలంకరణలతో తీర్చిదిద్ది గొబ్బెమ్మలతో ముస్తాబు చేస్తూ పరిభక్తులైనటువంటి హరిదాసుల వేషధారణలో విద్యార్థులు అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీల వల్ల విద్యార్థులలో ఉన్న ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీయవచ్చుఅన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్ గారు ట్రెజరర్ తోట శ్రీధర్ వైస్ ప్రిన్సిపాల్ థామస్ చాకో ఏవో జి.రవి, కల్చరల్ ఇంచార్జ్ సిహెచ్ విజయ, పిఇటీ శ్రీకాంత్ , జి చంద్రం, జి.లావణ్య పాల్గొన్నారు.

రాజపేట : రాజపేట మండలంలోని జెడ్ పి హెచ్ స్ నిమిలా పారుపల్లి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు భాగంగా గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ,ప్రసాద్, బుగ్గారెడ్డి, భారతి ప్రసన్నకుమారి, మల్లేశం, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్

మహర్షి మోడల్ హైస్కూల్లో సంబరాలు

భువనగిరిరూరల్ : బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో మహర్షి మోడల్ హైస్కూల్లో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు తెలుగు సంస్కృతి సాంప్రదాయాల ఉట్టిపడేలా ముగ్గులు వేసి అందంగా రంగులు తీర్చిదిద్దారు. పలువులు రంగురంగుల గాలిపటాలు ఆకాశంలో ఎగరవేశారు. విద్యార్థులు అందరూ కలిసి భోగి మంటలు వెలిగించి, పొంగలి తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లేశం, వైస్ ప్రిన్సిపాల్ పి జ్యోతి, అధ్యాపకులు పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-వలిగొండరూరల్

యువతకు క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగా రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఏదుళ్లగూడెం స్టేజి వద్ద ఏజేఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ క్రీడల్లో గెలుపొందిన లింగరాజు పల్లి జట్టుకు మొదటి బహుమతి 15,116 నగదుతోపాటు షీల్డ్, ద్వితీయ బహుమతి పొందిన పహిల్వాన్ పురం జట్టుకు 10,116 నగదు తోపాటు షీల్డ్ బహుమతులు ప్రదానం చేశారు. . ఈ కార్యక్రమంలో ఏ జె ఆర్ ఫౌండేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

డ్రోన్ హెలికాప్టర్ సహాయంతో శాంపిల్స్ సేకరణ

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మర్యాల గ్రామంలో గురువారం పీహెచ్‌సి సెంటర్‌లో టీబీ పేషంట్లకు సంబంధించి టిబి కఫం పరీక్షకు సేకరించి శాంపిల్స్‌ను త్వరగా ల్యాబ్‌కుపంపేందుకు డ్రోన్ హెలికాప్టర్ సహాయంతో శాంపిల్స్ బీబీనగర్ ఎయిమ్స్‌కు డెమోట్రయిల్‌రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ లో 6వ తరగతి లోని 100 సీట్లకు,7 నుండి 10వ తరగతి లో గల ఖాళీల భర్తీకి గాను నోటిఫికేషన్ విడుదల అయ్యిందని స్థానిక ప్రిన్సిపల్ అంబటి శోభారాణి గురువారం ప్రకటనలో తెలిపారు. అర్హులైన ద్యార్థులు ప్రవేశ పరీక్షకు www.telanganams.cgg.gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఈనెల 22 వరకు చేసుకోవాలని తెలిపారు.

నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్‌గా పులేపాక అంబేద్కర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా ఈ నెల జనవరి 12 న స్వామీ వివేకానంద జయంతిని (జాతీయ యువజన దినోత్సవం)పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ నెహ్రూ యువ కేంద్ర ఆద్వర్యంలో మహారాష్ట్రలోని నాసిక్‌లో జరుగుతున్న 27 వ జాతీయ యువజనోత్సవాలు (జనవరి 12 నుండి 16వరకు) భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి సుమారు ఏడువేల ఐదువందల మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. తెలంగాణ ప్రాంతం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి యువజన నోత్సవాలకు నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ పులేపాక అంబేద్కర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎంపిక అయినట్లు తెలిపారు.

వాలీబాల్ పోటీలను విజయవంతం చేయాలి

- ఎస్ఐ రాఘవేందర్ గౌడ్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల కేంద్రంలో ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న మునుగోడు నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని ఎస్సై రాఘవేందర్ గౌడ్ తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్ కు సంబంధించిన పోస్టర్ ను పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం ఎస్ఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకు క్రీడా పోటీలు దోహదం చేస్తాయని తెలిపారు. నారాయణపురం మండల పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, గుడిమల్కాపూర్ ఎంపిటిసి శివరాత్రి కవిత సాగర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దోనూరు జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కిడి ధన్వంత రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్ కు స్పాన్సర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు చిలువేరు శివ ,చిలువేరు మురళి, అరవింద్ రెడ్డి, మధు, వినుకొండ శ్రీను, గవ్వల సందీప్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-వలిగొండ



మండల కేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,మెరుగు వెంకటేశం మాట్లాడుతూ వలిగొండ మండలం జిల్లాలోని 37 గ్రామ పంచాయతీలతో కూడి పెద్ద మండలంగా ఉందన్నారు. ఈ ప్రాంత రైతులందరూ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని ట్రాన్స్‌ఫార్మర్ లు పాడైపోయినప్పుడు రామన్నపేట, భువనగిరి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. వెంటనే కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు మంగ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా నరముల నవీన్ యాదవ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాకార్యదర్శిగా నరముల నవీన్ యాదవ్ నియమితులయ్యారు. గురువారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ సేన రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ నేను యువజన కాంగ్రెస్ 2020 లో జరిగిన ఎన్నికలలో పోటీ చేసి భువనగిరి అసెంబ్లీ కమిటీ లో ప్రధాన కార్యదర్శిగా గెలుపొందడం జరిగిందన్నారు. అప్పటి నుండి యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ పిలిపు ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయడం, మొన్న జరిగినట్టువంటి సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గెలుపు కోసం పని చేయడం గొప్ప అవకాశంగా భావిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ నియమించే భువనగిరి ఎంపీ అభ్యర్థి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తను ఎన్నికలకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి , ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నింగల ప్రభాకర్,రాష్ట్ర ప్రధనకార్యదర్శిలు పుట్ట గిరీష్ కుమార్ గౌడ్,హరీష్, రాష్ట్ర కార్యదర్శి వంగల వెంకన్నగౌడ్, ముచ్చల మనోజ్ యాదవ్, జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఐ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో సీపీఐ సభ్యత నమోదు కార్యక్రమాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ పేరబోయిన పెంటయ్య గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీఐది భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర అన్నారం. తెలంగాణ సాయుదపోరాటం నిర్వహించి 10లక్షల ఎకరాల పేద ప్రజలకు భూమిని పంచిన ఏకైక పార్టీ అని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కూడా ముందుండి పోరాడి తెలంగాణ వచ్చే వరకు పోరాటంలో ముందువరసలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్ , మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు గ్రామ శాఖ కార్యదర్శి ముఖ్యర్ల పెంటయ్య గ్రామ శాఖ సహాయ కార్యదర్శి పల్లెపాటి అంజనేయులు,దండబోయిన నగేష్ భగత్ సింగ్ యూత్ అధ్యక్ష కార్యదర్శులు పాకలపాటి రాజు,కంబాల వెంకటేష్ యూత్ సభ్యులు గుండ్లపల్లి మహేష్,బండ రామచంద్ర అనంతుల నరసింహ,సత్యం,తోటకూరి శేఖర్, నరసింహ,కంబాల శ్రీశైలం,సత్యం,రాజు అరవింద్ తదితరులు పాల్గొన్నారు

'వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విద్యార్థులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని, విద్యాభ్యాసంలో రాణించాలని, శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రిన్సిపాల్ బండిరాజుల శంకర్ అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, యువకులకు స్వామి వివేకానంద ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఉపాధ్యాయులు జూకంటి సిద్దులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, పెండెం విజయ భవాని, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, సామల లలిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని పాల్గొన్నారు.

సీఎం పీఆర్‌ఓగా మామిడాల శ్రీధర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు, పిఆర్‌ఓగా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన మామిడాల శ్రీధర్ ని గురువారం నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బొరెడ్డి అయోధ్యరెడ్డి, మరియు మామిడాల శ్రీధర్‌లను ముఖ్యమంత్రికి పిఆర్వోలుగా నియామకంకావడంతో యాదాద్రి భువనగిరిజిల్లాలోని ఆలేరు, భువనగిరి నియోజకవర్గం చెందిన పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పీవీఆర్ చేతనలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-నార్కట్ పల్లి

మండల కేంద్రంలోని పీవీఆర్ చేతన పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యే వేముల విరేశం సతీమణి వేముల పుష్పతో కలిసి గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాతి సెలవు ల తర్వాత ఈ పాఠశాల లో విద్యార్థులందరికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గురించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెసస్పాండెంట్ పుచ్చాకాయల వెంకట్ రెడ్డి, డైరెక్ట్ సునీత, పుల్లలం అచ్చులు గౌడ్, సట్టు. సతయ్య, కట్ట రేవతి, బైరోజు అనిత, హిమ బిందు, లక్ష్మి, కళ్యాణి, చేతన్య, జ్యోతి పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శుక్రవారం | జనవరి 12. 2024 | www.navatelangana.com


ఊర్లకు వెళ్లే వారు జాగ్రత్తలు వహించాలి: సీఐ

నవతెలంగాణ-చిట్యాలటౌన్




సంక్రాంతి పండుగ సెలవులు ఉన్నందున పండుగలకు సొంత ఊళ్లకు, దూర ప్రాంతాలకు వెళ్లే చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నార్కట్ పల్లి సిఐ మహేష్ తెలిపారు. విలువైన వస్తువులను ఇంటిలో పెట్టరాదని తెలిపారు. బీరువా తాళాలను ఇంట్లో వదిలి వెళ్లకుండా, తమతోపాటే తీసుకెళ్లాలని సూచించారు. ఇంటికి వేసిన తాళం కనిపించకుండా కర్టన్ వేయాలని, ఇంట్లో లైట్ వెలిగి ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు ఉన్నవారు పనిచేసేలా చూసుకోవాలని అన్నారు. అనుమానాధస్పదమైన వ్యక్తులు ఎవరైనా తిరుగుతున్నట్లయితే 100 డయల్ చేయడం కానీ చిట్యాల నార్కట్పల్లి పోలీస్‌స్టేషన్‌లకు సమాచారం అందించాలని తెలిపారు.

ఇష్టారాజ్యంగా బదిలీలు ?



నల్లగొండ గ్రామీణాభివృద్ధి శాఖలో
నిబంధనలు బేఖాతర్
చక్రం తిప్పుతున్న ఓ ముఖ్య అధికారి
ప్రజాప్రతినిధుల ఆదేశాలకే మొదటి ప్రాధాన్యత
ప్రశ్నించిన ప్రతి ఒక్కరికి స్థానచలనం



With above subject cited I would like to bring to your notice that I am hear with putting the following proposal of transfer of APM as follows.

S.No.	Name of the APM	Present place of working	Place to be Transfer
1	Dassri Mireshwararao	Gurrampodu(V.&M)	Narektpally(V&M)
2	Urupakka Yadaiah	Nampalli(V&M)	Chityala(V&M)

Therefore, I request you to consider to the above proposal issue the orders in favor.

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ(డీఆర్‌డీఓ)లో బదిలీలు ఇష్టారాజ్యంగా మారాయి. డీఆర్‌డీఓలోని ఓ ముఖ్య అధికారి చక్రం తిప్పుతూ నచ్చిన వారిని నచ్చిన చోటికి బదిలీ చేస్తున్నారని తెలిసింది. నిబంధనలు పాటించడం లేదని ఆరోపణలున్నాయి. ప్రజా ప్రతినిధుల ఆదేశాలే తన ఆదేశాలుగా మారుస్తూ.. తనకు అనుకూలంగా ఉన్నవారి కోసం జిల్లా కలెక్టరేట్‌లోని ఓ ఉన్నతాధికారి అనుమతులు అంటూ బదిలీలు చేస్తున్నారని ఉద్యోగులు మండిపడుతున్నారు. డీఆర్‌డీఓ కార్యాలయ పరిధిలో పనిచేసే ఒక ఉద్యోగితోనే ఆ ముఖ్య అధికారి ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖలు తెప్పించి, ముడుపులు తీసుకొని వారికి కావలసిన చోటికి బదిలీలు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని ఓ ప్రజాప్రతినిధికి వెన్నంటి ఉండే ఉద్యోగితో బదిలీల తతంగానికి సంబంధించి చక్రం తిప్పినట్టు తెలిసింది. ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పేందుకు, ఫిర్యాదు చేసేందుకు ఉద్యోగులు భయపడుతున్నారు. గత కొంతకాలంగా ఉద్యోగుల బదిలీలపై నిషేధం ఉంది. ప్రభుత్వం ఎలాంటి అనుమతులూ ఇవ్వలేదు. అవసరాల రీత్యా ఒకవేళ ఉద్యోగి లేదా ఉద్యోగులను బదిలీ చేయాల్సి వస్తే దానికి సరైన కారణం చూపాల్సి ఉంటుంది. సదరు ఉద్యోగి విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని సంబంధిత మండలం నుండి ఏదైనా ఫిర్యాదు అందితే లేదా ఆ మండలంలో గడిచిన కొంతకాలం నుండి ఉద్యోగి విధి నిర్వహణ లోపం వల్ల ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోలేక వెనుకబడుతుంటే కూడా బదిలీ చేసుకునే అవకాశం సంబంధింత శాఖకు ఉంది. అయితే డీఆర్‌డీఓ కార్యాలయంలో ఇవేవీ లేకుండానే మంచిగా పని చేస్తున్న ఉద్యోగులను అకారణంగా ఒక చోట నుండి మరొక చోటికి బదిలీలు జరుగుతుండటం గమనార్హం. అందుకు ఉదాహరణ గత అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు జరిగిన ఉద్యోగుల బదిలీలే అంటూ ఆ సంస్థలోని ఉద్యోగులు చర్చించుకున్న అంశాలు గుప్పుమన్నాయి. బదిలీల వల్ల ఆ శాఖ లక్ష్యాన్ని చేరుకోలేకపోతుందనే విషయం జడ్పీ సమావేశంలోనూ పలుమార్లు చర్చకు వచ్చిందని తెలిసింది.

దొడ్డి దారిన బదిలీలు...

ప్రజాప్రతినిది సిఫార్సు లేఖతో బదిలీలు చేసారని ఏపీఎంలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం బదిలీలు నిషేధించిన సమయంలో అనుకోని బదిలీలు జరగటం, అది ఎన్నికలకు కొద్ది రోజుల ముందు గత సెప్టెంబర్ 18వ తేదీన బదిలీలు జరగటంపై ఏపీఎంలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ బదిలీల వ్యవహారంలో నేషనల్ హైవేకు సంబంధించిన ఓ ఏపిఎం కీలకంగా వ్యవహరించినట్టు తెలిసింది. అనుకున్న చోటికి బదిలీలు కావాలంటే ప్రజా ప్రతినిధుల లేఖ ఉంటే చాలని పలువురు చెబుతున్నారు. ఆ ముఖ్య అధికారికి గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధుల అండదండలు మెండుగా ఉండడంవల్ల ఎంతటి ఇబ్బందినైనా తట్టుకున్నారు తప్ప ఫిర్యాదు చేసే సాహసం ఎవరూ చేయలేకపోయారని తెలిసింది. ఇలా బదిలీలు జరిగితే తమకు కావలసిన పోస్ట్ ఎప్పటికీ దొరకకుండా చేస్తారా అని మిగిలిన ఏపీఎంలు వాపోతున్నారు. అదేవిధంగా అనుభవం లేని వారి వల్ల అనేక సమస్యలు రావటమే కాకుండా అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది అనే అభిప్రాయం ఉద్యోగులలో ఉంది. ఇదేంటని అడిగిన వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిసింది. చండూరు మండలంలో పని చేస్తున్న ఏపీవోను సస్పెండ్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు కార్యాలయం నుంచి ఫైల్ వెళ్లినట్టు తెలిసింది. ఏపీఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌ను కలిసి వాస్తవ విషయాన్ని వివరించడంతో ఆ సస్పెన్షన్ ఆగిందని ఉద్యోగులు అంటున్నారు.

బదిలీపై రాష్ట్ర కార్యాలయానికి...

నలుగురు ఏపీఎంలపై అక్రమంగా బదిలీ వేటు వేశారని తెలిసింది. నార్కట్‌పల్లిలో పనిచేసే ఏపిఎం నాంపల్లికి బదిలీ అయ్యారు. నాంపల్లిలో పనిచేస్తున్న ఏపిఎం చిట్యాలకు, చిట్యాలలో పని చేస్తున్న ఏపీఎం గుర్రంపోడుకు, గుర్రంపొడులో పని చేస్తున్న ఏపీఎం నార్కట్‌పల్లికి బదిలీ చేయడం జరిగింది. బదిలీ వ్యవహారం నచ్చని నార్కట్ పల్లి ఏపీఎం రాష్ట్ర కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. దీంతో గత మూడు నెలలుగా నాంపల్లి మండలంలో ఏపీఎం పోస్టు ఖాళీగా ఉంది. అయితే, అనేక సమస్యల తో సతమతమవుతున్న కొంతమంది ఏపిఎం, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పరస్పర బదిలీలు పెట్టుకున్నప్పటికీ వారిని మాత్రం బదిలీ కాలేదు.

ప్యూర్లీ అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్..: కాళిందిని (డీఆర్‌డీఓ పీడి)

పరిపాలన సౌలభ్యం కోసం కలెక్టర్ అనుమతితో బదిలిలు జరుగుతున్నాయి. బదిలీల విషయంలో ఎవరి డెసిషన్ ఏమీ ఉండదు. అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్‌లో కలెక్టర్ తీసుకున్న నిర్ణయం ప్రకారమే బదిలీలు జరిగాయి.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల కేంద్రానికి చెందిన నాగార్జున హై స్కూల్ కరస్పాండెంట్, సీనియర్ జర్నలిస్ట్ మారగాని వెంకన్న మాతృమూర్తి మారగాని జయమ్మ కుటుంబ సభ్యులతో పాటు మండల కేంద్రానికి చెందిన సూరారపు భారతమ్మ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కట్టోజు బిక్షం, చింతమల్ల బక్కయ్యల కుటుంబ సభ్యులను గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సానుభూతిని తెలియజేసిన వారిలో సర్పంచులు గోరుగంటి ఉష రామ్ కిషన్ రావు , తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి ,గుర్రం సత్యనారాయణ,మరాటి రామస్వామి,బొల్లెపల్లి అశోక్, గోరుగంటి ఉషా రామ్ కిషన్ రావు,ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి,పగిళ్ల అశోక్ రెడ్డి, కళ్లం కృష్ణారెడ్డి బండారు లింగారెడ్డి,చురుకంటి చంద్రారెడ్డి,తీగల మల్లారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, ఉప్పుల పాపయ్య, మద్ది లింగయ్య,సురిగి రామచంద్రయ్య,రహీం పాష, లింగాల రామచంద్రయ్య,పసుల వెంకన్న పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రైల్వే ఉద్యోగస్తులుడిమాండ్ చేశారు. గురువారం సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘం ఘట్కేసర్ బ్రాంచ్ ఈనెల 8 నుండి 11 వరకు చేపట్టిన నిరాహార దీక్షను సెక్రెటరీ కైలాష్ అధ్వర్యంలో భువనగిరి రైల్వేస్టేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైల్వే ప్రయాణంలో ఎంతో మంది క్షేమంగా ఇంటికి చేరుకోవడానికి కరోన సమయంలో ప్రాణాలను కుడా లెక్క చేయకుండ ఉన్నాము ఇప్పుడు మమ్ములను ఆదుకొని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అలా చేయని యెడల ఎలాంటి ప్రాణ త్యాగానికైనా వెనకాడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ రామకృష్ణ , ట్రెజరర్ బిక్షపతి, వైస్ చైర్మెన్ శ్రీనాథ్, అసిస్టెంట్ సెక్రటరీ దేవయ్య పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తయ్యేలా చూడాలి



- జెడ్పీ సీఈఓ సిహెచ్. కృష్ణారెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి దరఖాస్తులు ఆన్ లైన్ ప్రక్రియను సకాలంలో పూర్తయ్యేలా చూడాలిని యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ సీఈఓ సిహెచ్. కృష్ణారెడ్డి అన్నారు.గురువారం స్థానిక ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు.అనంతరం వివరాలు తెలుసుకున్నారు మొత్తం 12334 దరఖాస్తులు వచ్చినట్టు ఇప్పటివరకు 9464 వరకు దరఖాస్తులు కంప్యూటరీకరణను చేసినట్టు చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజా పాలన దరఖాస్తులు చేస్తున్న క్రమంలో ఎలాంటి అవకతవకులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీ నివాస్ రావు,స్పెషల్ ఆఫీసర్ జ్యోతి కుమార్, ఎంపిడివో సరిత, తదితరులు ఉన్నారు.

27న మున్సిపల్ చైర్మెన్‌పై అవిశ్వాసం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈ నెల 27న మున్సిపల్ చైర్మెన్ అవిశ్వాసంపై బలనిరూపణ చేసుకోవాలని కలెక్టర్ హనుమంతు కె జెండగే గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్యపైన అవిశ్వాస తీర్మానం కోరుతూ ఈ నెల 8వ తేదీ జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే కు 8 మంది కౌన్సిలర్ల సంతకాలతో కూడిన ప్రతులను, వార్డు కౌన్సిలర్లు భేతి రాములు, గుత్త సమంతా రెడ్డి, సంగు భూపతి, కందుల శ్రీకాంత్ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఆలేరు మున్సిపల్ లో 12 మంది కౌన్సిలర్లకు గాను బీఆర్ఎస్ 5 కాంగ్రెస్ 2 ,బీజేపీ 1 మొత్తం 8 మంది కౌన్సిలర్ లు చైర్మన్ కు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. అవిశ్వాసం తీర్మానం పై నిర్ణయం తీసుకుంటు తేదీ కలెక్టర్ ప్రకటించడంతో ఆలేరు పట్టణంలో, జిల్లావ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. పెద్ద మొత్తంలో కౌన్సిలర్ల కొనుగోలుకు భేరాసారాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ కుర్చీని కైవసం చేసుకోవాలని, పట్టు కోల్పోకుండా చైర్మెన్ పదవి కాపాడుకోవాలని బీఆర్ఎస్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి



- ఆర్డీవో సూర్యనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

అర్హత కలిగిన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ లోని ఎమ్మార్వో, ఎండిఓ, ఏఇఓ, కళాశాల ప్రిన్సిపాల్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ఉన్నందున పట్టభద్రుల ఓటర్ జాబితా తయారీకి ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఫిబ్రవరి 6 వరకు పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. అన్ని మండల కార్యాలయాల్లో ఫామ్ 18 ఓటు హక్కు నమోదుకు సిద్ధం చేశామన్నారు పట్టబద్రులు ఓటు హక్కు నమోదు కోసం విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని తాసిల్దార్ సాయి గౌడ, ఆంజనేయులు, హేమమాలి, రవికుమార్ ,ఎంఈఓ సలీం షరీఫ్, ఎస్ ఎల్ ఎం టి రమేష్, డిఎల్‌ఎంటి కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మనోధైర్యం పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోదాడరూరల్



విద్యార్థులు మనోధైర్యం పెంపొందించుకోవడం కోసం మార్షల్ ఆర్ట్స్ క్రీడలు నేర్చుకోవాలి అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన సుమన్ చోటా ఖాన్ కరాటే అకాడమీ విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, షీల్డ్ లను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అందజేశారు. కోదాడ ప్రాంత విద్యార్థులకు కరాటేలో ఉత్తమ శిక్షణ ఇస్తున్న చోటా ఖాన్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు క్రాంతి కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మనోధైర్యం కల్పించేందుకు మార్షల్ ఆర్ట్స్ క్రీడలు నేర్చుకోవాలన్నారు. ఒకప్పుడు హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలకు పరిమితమైన శిక్షణ నేడు పట్టణంలో అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. కరాటే ఆత్మ రక్షణకు ఆత్మవిశ్వాసానికి ఎంతో దోహదపడుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు కరాటే విధిగా నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త ఎంప్లాయిమెంట్ కార్డు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

కొత్తగా ఎంప్లాయిమెంట్ కార్డు తీసుకోవాలనుకునే వారు www.employment.telangana.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నమోదు అనంతరం మెయిల్ ఐడికి యూజర్ ఐడి, పాస్వర్డ్ వస్తాయని అనంతరం విద్యార్థులు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారుల పరిశీలన అనంతరం అప్రూవల్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారుడు తన మెయిల్ ఐడి కి వచ్చిన యూజర్ ఐడి, పాస్వర్డ్ ద్వారా ఎంప్లాయిమెంట్ కార్డును పొందవచ్చు అని తెలిపారు. గతంలో జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నమోదు చేసుకొని ఎంప్లాయిమెంట్ కార్డు తీసుకున్నవారు మూడేళ్లకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాల్సి ఉండేదని ఇకనుండి ఉపాధి కల్పన కార్యాలయాల ద్వారా ఎంప్లాయిమెంట్ కార్డు తీసుకున్న వ్యక్తికి 54 సంవత్సరాల వయసు వచ్చే వరకు, లేదా ఉద్యోగం పొందే వరకు రెన్యువల్ చేసుకోవాల్సిన అవసరం లేదని ఎంప్లాయిమెంట్ అధికారి ప్రకటనలో స్పష్టం చేశారు.



విలేకరిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సాక్షి విలేకరి కర్నాటి సైదులును గురువారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పరామర్శించారు. ఆయనవెంట మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ ,ఎంపీపీ జానీ యాదవ్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, పీసీసీ సభ్యులు జాల నర్సింహారెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ , కొర్ర రాంసింగ్ నాయక్, హరికృష్ణ ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు. కె జెండగే అధికారులకు సూచించారు. గురువారం నాడు కలెక్టరేటు కాన్ఫరెన్సు హాలులో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించి, మాట్లాడారు. రోడ్లు అభివృద్ధికి సూచిక వంటివని, అలాంటి రోడ్ల మీద ప్రమాదాల నివారణ, ప్రమాదాల తగ్గింపుకు అన్ని రకాల భద్రతా చర్యలను తీసుకోవాలని, కమిటీలో వున్న శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చూడడం, ప్రమాదాలు జరిగే ముఖ్య ప్రదేశాలలో ప్రమాద సూచికలు, మలుపుల వద్ద స్పీడ్ లిమిట్స్ సూచికలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. నేషనల్ హైవే సంబంధించి ఆందోల్ మైసమ్మ గుడి, ఖైతాపూర్, ఎల్లగిరి, లక్కారం, ధర్మాజిగూడెం, చౌటుప్పల్ ప్రదేశాలలో సైన్ బోర్డు, వేగ నియంత్రణ, ప్రమాద సూచికలు, లైటింగ్, బ్లింకర్స్ తదితర భద్రతా చర్యలు తీసుకోవాలని, వంగపల్లి అండర్ పాస్ వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని, ఎయిమ్స్ వద్ద వచ్చే జూన్ వరకు పూర్తయ్యే ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని, ఆర్అండ్ బి, పంచాయితీరాజ్ రోడ్ల నిర్మాణం జరుపుతున్న సమయంలో ముందుగానే ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, ప్రతి నెలా జరిగే రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న చర్యలపై ప్రగతి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మెంబర్ కమ్ సెక్రటరీ, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శంకరయ్య, అసిస్టెంట్ పోలీసు కమిషనర్ కె.శివరామిరెడ్డి, ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు ఎం.ప్రభాకరరెడ్డి, రోడ్ సేఫ్టీ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ఎస్.ఎన్. జావేద్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పరిపూర్ణ చారి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్.వెంకటేశ్వర్లు, మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఇమ్రాన్ అహ్మద్, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కరరెడ్డి, ఎన్ హెచ్ ఏ మేనేజరు జీఎల్ నవకాంత్, అసిస్టెంట్ మేనేజరు హుస్సేన్, జిఎంఆర్ టోల్ మేనేజరు ఎం సతీశ్ కుమార్, రోడ్లు భవనాలు, పంచాయితీరాజ్ శాఖల ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-మునగాల

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వీరబోయిన వెంకన్న అద్యక్ష తన పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికా రంలో రాగానే రైతులకు 2 లక్షల రుణ మాఫీని చేస్తామని 3 లక్షల రూపాయల కొత్త రుణాలు ఇస్తామన్న హామీ ఏమైం దని ప్రశ్నించారు.కౌలు రైతులకు ఎకరా నికి 15 వేలు ఇస్తామన్న రైతు భరోసా ను తక్షణమే అమలు చేయాలన్నారు. రైతులకు రైతుబంధు పథకం కింద పం టల పెట్టు బడి సహాయం అందలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం ఎకరం లోపు ఉన్న రైతులకు మాత్రమే బ్యాం కు ఖాతా లో రైతు బంధు జమ చేయ టం ఏమిటని ప్రశ్నించారు.ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దాలన్నింటిని అమలు చేసి తీరాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చ లకూర స్వరాజ్యం, షేక్ సైదా, విజయల క్ష్మి, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి,ఉపేందర్,గోప య్య,వెంకటాద్రి,జ్యోతి,వెంకట కోటమ్మ, బోళ్ళ కృష్ణారెడ్డి,వెంకట్ రెడ్డి, మంగ య్య గురువయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైతే సహించేది లేదు

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నార్కట్ పల్లి



ప్రభుత్వ భూములను అన్యాక్రాంతమైతే సహించేది లేదని, భూములను కబ్జా చేసిన వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ భూములు, చెరువు సికం అన్యాక్రాంతం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల సర్వసభ్య సమావేశంలో నార్కట్ పల్లి ఎంపీటీసీ మూడు పాశం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సర్వేనెంబర్ 591, 481 479 ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైనయని సభ దృష్టికి తీసుకువచ్చారు. పలువురు సర్పంచ్‌లు ఎంపీటీసీలు భూఆక్రమణల గురించి వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అన్యాకాంతం చేసే ఎంతటి వారినైనా సరే సహించేది లేదనారు. రెవెన్యూ అధికారులు వాటి వివరాలు సేకరించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించండి : నార్కట్ పల్లి, మాధవ ఎడవల్లి, చిన్నతమ్ములగూడెం, తొండల్వై, అక్కనపల్లి, ఏపీ లింగోటం గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. దీనిపై పరిష్కారానికి సదరు అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

అభివృద్ధికి కృషి: జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి

మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంగా పనిచేస్తూ అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించండి..

నార్కట్ పల్లి, మాధవ ఎడవల్లి ,అక్కనపల్లి గ్రామాలలో కృష్ణా జలాల సరఫరా ఇబ్బందులు ఉన్నాయని పరిష్కరించాలని సర్పంచులు నరేందర్ రెడ్డి మాదాసు చంద్రశేఖర్ కోరారు . దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కృష్ణా జలాల సరఫరాలో ఉన్న ఇబ్బందులను ఆర్డబ్ల్యూఎస్ ఇంట్రా గ్రిడ్ ఇంజనీర్లు పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

సర్పంచులకు వీడ్కోలు సన్మానం..

ఈనెల 30వ తేదీన సర్పంచుల పదవీకాలం ముగియనున్న సందర్భంగా మండల సర్వసభ్య సమావేశంలో మండలంలోని 29 గ్రామపంచాయతీల సర్పంచులకు ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి సర్పంచులకు వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు మండలంలోని 25 మంది సర్పంచులు హాజరయ్యారు. జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే వేముల వీరేశం ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి సర్పంచులకు పూలదండలు వేసి, శాలువాలతో సత్కరించి జ్ఞాపిక అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్ మండల ప్రత్యేక అధికారి వెంకయ్య వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి గౌడ్, డిప్యూటీ తహసిల్దార్ ఆజం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం కు సన్మానం..

నకిరేకల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం తొలిసారిగా జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో హాజరైన వేముల వీరేశం కు మండలంలోని మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, జర్నలిస్టులు, వేరువేరుగా ఘనంగా సన్మానించారు.

స్టడీ మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నారాయణ బిట్ బ్యాంక్, మోడల్ పేపర్స్ తో కూడిన స్టడీ మెటీరియల్ ను పాఠశాల పూర్వ విద్యార్థి మిర్యాలగూడ నారాయణకాలేజ్ ఏజీఎం దొంతిరెడ్డి కర్ణాకర్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థుల్ని ప్రోత్సహిస్తూ అందిస్తున్న ఇటువంటి సహాయ సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుంటూ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కష్టపడి చదవాలని రేపటి నుండి మొదలయ్యే సంక్రాంతి సెలవులను సైతం సద్వినియోగపరచుకొని, విద్యార్థులు చదవాలని కోరారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధిస్తూ చదువుల్లో రాణించే పేద విద్యార్థులకు దాతల సహకారం తప్పక ఉంటుందని అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.నరసకుమారి, సైదులు, శౌరి, వెంకటేశ్వరరావు, చల్లా ప్రభాకర్ రెడ్డి, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, కళ్యాణి, భవాని, రవి స్రవంతి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అక్రమంగా ప్రజల వద్దనుండి తక్కువ రేటుకు పీడీఎస్ బియ్యం కొని కిరాణా షాప్‌లో అమ్ముకోవడానికి బియ్యంను టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న వలిగొండ మండలం టేకులసోమారం గ్రామానికి చెందిన కోడితల వెంకటేశ్వర్లును గౌస్ నగర్ రైతు వేదిక సమీపంలో పెట్రోలింగ్ విధులు నిర్వాసితున్న భువనగిరి రూరల్ యస్ఐ పి శివనాగ ప్రసాద్, ఎస్ ఓ టి సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. నిందితుడి తరలిస్తున్న 13.45 క్వింటాల పిడియస్ బియ్యాన్ని, నిందితుడి టాటా ఏస్ వాహనంను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు భువనగిరిరూరల్ యస్ ఐ వి సంతోష్ కుమార్ తెలిపారు.

వడ్డె ఓబన్న పోరాటం చిరస్మరణీయం

- అదనపు కలెక్టర్ ఏ భాస్కర్ రావు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



దేశం కోసం స్వాతంత్ర్య పోరాటం చేసిన వీరులలో వడ్డె ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు అన్నారు. గురువారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డె ఓబన్న 217 వ జయంతి సందర్భముగా వారి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి పి అమరేందర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్య మాన్య, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ, కుల సంఘ నాయకులు, వడ్డెర జిల్లా అధ్యక్షులు బొంత సుధాకర్, గౌరవ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, నాయకులు గండికోట హరికృష్ణ, సూర శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

ఐలు సావనీర్ ఆవిష్కరించిన జడ్జి మహతి వైష్ణవి



నవతెలంగాణ-చౌటుప్పల్

ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఆధ్వర్యంలో రాజ్యాంగం-ప్రజలు అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా తీసిన సావనీర్‌ను గురువారం చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి ఆవిష్కరించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు అనేక వసతులు కల్పించిందని, ప్రజలందరూ కట్టుబడి ఉండాలని తెలిపారు. ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఆలిండియా లాయర్స్ యూనియన్ సేవ్ కాన్స్టిట్యూషన్ సేవ్ డెమక్రసీ అనే నినాదాన్ని తీసుకొని ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, న్యాయవాదులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, రాపోలు వేణు, పి.మహిపాల్‌రెడ్డి, జెల్ల రమేశ్, జంగయ్య పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ పంతంగి గ్రామ శాఖ ఆధ్వర్యంలోసంక్రాంతి క్రీడోత్సవాలను గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని చౌటుప్పల్ ఎస్సై యాదవ రెడ్డి మాజీ సర్పంచ్ చీర్క సంజీవరెడ్డి ప్రారంభించారు.గ్రామంలో గత 26 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు.అదేవిధంగా మహిళలకు ముగ్గుల పోటీలతో పాటు చెస్,క్యారం ఆటల పోటీలు నిర్వహిస్తున్నమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమ%శీ%లో %బీకీక్మీ% గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు నక్క నాగరాజు,సుక్క శ్రీకాంత్ %బాకీక్మీ% అధ్యక్ష కార్యదర్శులు బోయ నగేష్,బర్రె లవకుమార్ నిర్వాహకులు రోడ్డ శివకుమార్,రోడ్డ శ్రీకాంత్,బోయ పృథ్వీరాజ్,బోయ సాయికిరణ్,బర్రె శశిధర్ %ణ్‌బీక్మీ% నాయకులు నక్క లింగస్వామి,సిద్ధగోని శ్రీకాంత్,రత్నం శ్రీకాంత్,రోడ్డ మధు కుమార్ తదితర యువజన నాయకులు

హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని లారీ మోటార్ వాహనాలు డ్రైవర్లు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మోటార్ వాహనాలనాయకులు మాట్లాడుతూ కావాలని చెప్పి ఏ వాహన డ్రైవర్ కూడా రోడ్డు ప్రమాదాలకు పాల్పడరని ఒకవేళ ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగినట్లయితే 10 సంవత్సరాల జైలు శిక్ష పది లక్షల జరిమానా విధించాలని 106 /2 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు దీనివల్ల డ్రైవర్లు ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు పడతారు అన్నారు ఈనెల 9 నుండి 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డ్రైవర్లు అంతా పాల్గొని సమ్మెకు మద్దతు ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో సతీష్ గోపాలకృష్ణ రామకృష్ణ నాగరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య చీలిక

- హైదరాబాద్‌కు వెళ్లిన మిగిలిన కౌన్సిలర్లు
- జగదీశ్‌రెడ్డి పై భారం వేసిన చైర్పర్సన్
- అవిశ్వాసానికి మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మెన్ల పై పెట్టిన అవిశ్వాస తీర్మానం తో బీఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య విభేదాలు చీలిక దశకు చేరాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్‌ల పోకడలు నచ్చకపోవడంతో పాటు తమ వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టలేదని అవిశ్వాస తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు వ్యతిరేకిస్తున్నారు. తమ వార్డుల అభివృద్ధిపై చిన్న చూపు చూస్తున్నారని వ్యతిరేక వర్గం కౌన్సిలర్లు పలుమార్లు బాహాటంగా విమర్శలు చేశారు. ఇటీవలే వీరంతా ఏకమై గత రెండు నెలలుగా చైర్‌పర్సన్‌పై అవిశ్వాసంపెట్టాలనే యోచన చేస్తూ వచ్చారు. ఒకరకంగా ఈ అవిశ్వాసం విషయం పట్టణంలో చర్చనీయాంశంగా మారుతూ వచ్చింది. అవిశ్వాసం విషయంపై కొంతమంది కౌన్సిలర్లు జగదీష్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిసింది. కానీ ఆ వార్తలు రూమర్స్ అని ఆయన కొట్టిపారేశారని ఒక కౌన్సిలర్ నవ తెలంగాణ తో పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు గాను బీఆర్ఎస్ కౌన్సిలర్లే ఉత్సుకత ప్రదర్శిస్తూ వచ్చారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ,బీఎస్పి పార్టీల కౌన్సిలర్లు కూడా అవిశ్వాసానికి సై అనడంతో 31వ వార్డుకు చెందిన కొండపల్లి నిఖిల భర్త దిలీప్ రెడ్డి



వ్యూహాత్మకంగా వ్యవహరించి బీఆర్ఎస్‌కు చెందిన 30 మంది కౌన్సిలర్లలల్లో 16 మంది మద్దతు తీసుకొని వెంటనే కాంగ్రెస్‌కు చెందిన ఎనిమిది మంది, బీజేపీ కి చెందిన నలుగురు, బిఎస్పి కి చెందిన నలుగురు ని ఏక పర్చి మొత్తం 32 మంది తో సంతకాలు తీసుకొని చైర్ పర్సన్, వైస్ ఛైర్మన్‌లపై అవిశ్వాసంకు తీర్మానం నోటీసులు ఇచ్చిన విషయం తెల్సిందే.వెంటనే ఆయన తన మద్దతు దారులను తీసుకొని టూర్ కు వెళ్లినట్లు ప్రచారం నెలకొంది.ఇక బి.ఆర్.యస్ లో చైర్ పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్ లతో కలుపుకొని మొత్తం 14 మంది మిగిలారు.కాగా అండమాన్ టూర్ కు వెళ్లిన జగదీష్ రెడ్డి హైదరాబాద్ కు చేరుకున్నట్లు తెలిసింది. వెంటనే ఆయన మిగిలిన 14 మంది కౌన్సిలర్లను హైదరాబాద్ కు రమ్మనడంతో వారు గురువారం హుటాహుటిన వెళ్లినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అవిశ్వాసం పై వారి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పార్టీ లైన్ దిక్కరించిన కౌన్సిలర్ల కు విప్ జారీ చేసే యోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.ఇక చైర్ పర్సన్ అన్నపూర్ణ మాత్రం పూర్తిగా జగదీశ్ రెడ్డి పైనే భారం వేసినట్లు తెలుస్తోంది. జనరల్ మహిళా కేటగిరీలో దళిత మహిళా అన్నపూర్ణ కు చైర్ పర్సన్ గా అవకాశం ఇచ్చి జగదీశ్ రెడ్డి అభినవ అంబెద్కర్ గా కొనియడబడ్డారు.మరి ఈ నేపథ్యంలో ఆమె పై స్వంత పార్టీ వారే తిరుగుబాటు ఎగర వేయడంతో ఈ అవిశ్వాసం ఎపిసోడ్ ని ఆయన ఏ విధంగా హ్యాండిల్ చేస్తారో అనే ఉత్కంఠ నెలకొంది.పాలక వర్గంలో రసవత్తరంగా మారుతున్న సమీకరణాలు మునుముందుఎలాంటి పరిణామాలకు దారి తీస్తాయో వేచిచూడాలి.



చేనేత కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

చేనేత కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరుతూ గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆయన నివాసం వద్ద, ఆలేరు పట్టణ చేనేత కార్మికులు కలిసి వినతిపత్రం అందజేశారు. చేనేత కుటుంబ స్థితిగతుల గురించి చర్చించి వారికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలని కోరారు. త్రిఫ్ట్, చేనేత మిత్ర వంటి ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూ చేనేత వృత్తి ద్వారా జీవనం కొనసాగిస్తున్న ప్రతి ఒక్క చేనేత కార్మికునికి గుర్తింపు కార్డు ఇవ్వాలని, ఐదు లక్షల చేనేత కార్మిక భీమా అందించేలా చూడాలని, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన పద్మశాలీలలో రాజకీయ చైతన్యం తీసుకురావడానికి పార్టీకి సంబంధించిన పదవులలో, ప్రజా పాలనలో జనాభా ప్రాతిపదికన తగిన ప్రాధాన్యం ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందగట్ల నిర్మలనరేందర్, నరేందర్, ఆర్ హనుమంతు, ఆర్ దత్తు, ద్వారపు శివశంకర్, చిక్క శ్రవణ్ కుమార్, డి మధు, ఆర్ విక్రమ్, ఎమ్ శ్రీధర్, బి మధు, కె కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఒడి శంకర్ మరణం తీరని లోటు

సామాజిక కార్యకర్త కొడారి వెంకటేశ్

నవతెలంగాణ-చౌటుప్పల్



అనాధలు, మానసిక వికలాంగుల ఆశ్రమం అమ్మ ఒడి వ్యవస్థాపకులు, నిర్వాహకులు జెల్ల శంకర్ మరణం తీరని లోటు అని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేశ్ అన్నారు. చౌటుప్పల్ పట్టణానికి చెందిన జెల్ల శంకర్ పది సంవత్సరాల క్రితం ఆలేరులో అనాధలు, మానసిక విలాంగుల కోసం అమ్మ ఒడి ఆశ్రమం నెలకొల్పి సేవలు అందించిన గొప్ప సేవాతత్పరుడు అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో శంకర్ భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం లేకున్నా ఎంతో శ్రమకోర్చి ఆశ్రమం నిర్వహించిన శంకర్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన శంకర్ 2009 నుండి 2014 వరకు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని కోర్టుల చుట్టూ తిరిగి జైలు శిక్ష అనుభవించాడని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా జెల్ల శంకర్ కుటుంబానికి 250 గజాల ఖాళీ స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఆశ్రమంలోని అనాధలు, మానసిక వికలాంగులను ఇతర ఆశ్రమంలో చేర్చి ఆదుకోవాలని కోరారు. అంతిమయాత్రలో నాయకులు ఉప్పు కృష్ణ, మచ్చ ఉపేందర్, ఇంజ పద్మ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో నాలుగు గేదెలు మృతి

నవతెలంగాణ-అర్వపల్లి

విద్యుద్ఘాతంతో నాలుగు గేదెలు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన శీలం నగేష్, తదూరి మల్లయ్య,గంట రవి, మేడిపల్లి నర్సయ్య పొలంలో పొలంలో వేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతం సంభవించడంతో నాలుగు పాడి గేదెల మృతి చెందాయి. తమకు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలలో ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల డేటాఎంట్రీ పనులు వేగవంతంగా చురుకుగా సాగుతున్నాయి. టాటా ఎంట్రీ వేగవంతం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండాగే, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సిహెచ్.కృష్ణా రెడ్డిలు ఆదేశాలుజారీ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్ రావు డేటా ఎంట్రీ సకాలంలో పూర్తయ్యేలా పొద్దు పోయే వరకు కార్యాలయాలలోనే ఉంటూ, పంచాయతీ సెక్రెటరీలతో, డెటాఎంట్రీ ఆపరేటర్లతో పనులు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 9251 దరఖాస్తులు అందాయని తెలిపారు.

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-నాగారం



గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు .గురువారం నాగారం మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైమాట్లాడుతూ గ్రామాలకు వచ్చిన నిధులను దుర్వినియోగం చేసుకోకుండా అధికారులు ప్రజలు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు ఈ సమావేశంలో ఎంపీపీ కూర మనీ వెంకన్న , తహసీల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీవో శోభారాణి , పీఏసీఎస్ చైర్మెన్ పాలపు చంద్రశేఖర్ ,సర్పంచులు ,ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

స్టోరీ రచనలో విద్యార్థికి బహుమతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణనికి చెందిన కొత్త వనజ కృష్ణ దంపతుల కుమారుడు, కొత్త శ్రామిన్ శరన్ 6 వ తరగతిలో టీఎస్ డబ్ల్యూ ఆర్ కొ ఎడ్యుకేషన్‌లో, భువనగిరిలో విద్యను అభ్యసిస్తూ, స్టోరీస్ కథనాల పోటీలలో పాల్గొనగా, జిల్లాలో జూనియర్ కాంపిటిషన్ లో మొదటి స్థానం గెలుచుకోగా జనవరి 9, గురుకులం జగద్గిరిగుట్ట లో స్టేట్ వైజ్ పోటీ ఇంగ్లీష్ స్టోరీలో (ఇడ్లైట్ కాంపిటీషన్) స్టేట్ జూనియర్ కాంపిటిషన్లో రెండవ బహుమతి సాధించాడు. మొదటి బహుమతి పదివేలు, రెండవ బహుమతి రూ.7500 చెక్కును, తెలంగాణ డిప్యూటీ సెక్రటరీ వెంకట లక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. ప్రిన్సిపల్ శ్రీరామ్ శ్రీనివాస్ తో పాటు అధ్యాపకులు కొత్త శ్రావణ్ శరన్ ను అభినందించారు.

మేరీమదర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-తుంగతుర్తి



సంక్రాంతి పండుగ సంబరాలను మండల కేంద్రంలోని మేరీ మదర్ పాఠశాలలో గురువారం ప్రిన్సిపాల్ మేరి విజ్జి ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హరిదాసుల వేషధారణతో విద్యార్థులు పాఠశాలకు రాగా సాంప్రదాయ నృత్యాలతో చిన్నారులు స్వాగతం పలికారు. భోగి మంటలను వేసి నృత్యాలు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా ఉట్టి కొట్టి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సంక్రాంతి విశిష్టత, సాంప్రదాయాలు, సాంస్కృతి గురించి అర్థమయ్యేలా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ రిన్సీ, సిస్టర్ హెలెన్, సిస్టర్ జ్యోతి, సిస్టర్ మరియ, స్టాఫ్ సెక్రటరీ అనిత అసిస్టెంట్ సెక్రటరీ అశోక్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కొండూరు సర్పంచ్ , సెక్రెటరీలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



చౌటుప్పల్ మండలంలోని పెద్ద కొండూరు సర్పంచ్ కాయితి రమేష్, పంచాయతీ కార్యదర్శి బోరం గీత ల అవినీతిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన కూసుకుంట్ల పృథ్వీరాజ్ రెడ్డితో పాటు పలువురు గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ అవినీతిపై 2022డిసెంబర్ 29న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఫిర్యాదులపై చౌటుప్పల్ డివిజనల్ పంచాయతీ అధికారి సాధన విచారణ జరిపి 2023 మార్చి 20వ తేదీన డిపిఒకు నివేదిక సమర్పించిందన్నారు. చౌటుప్పల్ డివిజనల్ అధికారి నివేదిక ఆధారంగా కేంద్ర ఫైనాన్స్ నిదురలో 6,53, 703 , స్టేట్ ఫైనాన్స్ లో 5,38,170 రూపాయలు, జనరల్ ఫండ్ లో 2,38,680 మొత్తం కలిపి 14,30,553, రూపాయలు అభ్యంతరాలు ఉన్నాయని గతేడాది మార్చి 23న కలెక్టర్ సర్పంచ్ కు షోకాజ్ నోటీస్ జారీచేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. నెలలు గడుస్తున్నా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులపై జిల్లా పంచాయతీ అధికారి ఆర్ సునంద ఇలాంటి చర్యలు తీసుకోని కారణంగా, తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ 25954/2023 వేయగా, రెడ్ పిటిషన్ పై విచారణ జయంతి హైకోర్టు నాలుగు వారాలలోపు ట్రెడిషనల్ ఫిర్యాదు పై చర్యలు తీసుకోవాలని 12-10-2023 రోజున కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఆర్డర్ వెలువరించి పది వారాలు గడుస్తున్నప్పటికీ సర్పంచి, పంచాయతీ కార్యదర్శి పై ఎలాంటి చర్యలు తీసుకోవడంలో జిల్లా పంచాయతీ అధికారి కావాలని కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని, హైకోర్టు ఆదేశాలు ముల్లంగించిన జిల్లా పంచాయతీ అధికారి సునంద పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన వారిలో రాంరెడ్డి, మల్లేశం కృష్ణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా రూపకల్పన, నమోదుకు నిబంధనలు పాటించాలి

- ఓటుకు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలి
- ఫిబ్రవరి 8న తుది జాబితా
- కలెక్టర్ హరిచందన దాసరి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలు వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంకు జరుగనున్న ఉప ఎన్నిక కు సంబంధించి ఓటర్ జాబితా రూప కల్పన, ఓటర్ నమోదుదరఖాస్తులు స్వీకరణ,పరిష్కారంపై నిబంధనల పాటించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు హేమంత కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్ తో కలిసి ఏఈఆర్ఓ లు, తహశీల్దార్ లతో సమావేశం నిర్వహించారు. ఓటర్ గా నమోదుకు 1 జనవరి 2024 నాటికి 18 సం.లు నిండిన ఓటర్‌లు ఫారం 6 ద్వారా ఓటర్ జాబితా లో నమోదుకు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పిబ్రవరి 2 వరకు దరఖాస్తులు విచారణ చేసి ఫిబ్రవరి 8 వ తేదీ ఓటర్ తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.ఓటర్ నమోదు కు జనవరి 21,22 తేదీ ల్లో అన్ని పోలింగ్ బూత్ లలో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు,బూత్ లెవెల్ అధికారులు పోలింగ్ బూత్ లలో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.ఓటర్ గా నమోదుకు పారం6, పారం 7 ద్వారా చిరునామా,ఫోటో మార్పు, చేర్పులు, పోలింగ్ స్టేషన్ నుండి పోలింగ్ స్టేషన్ మార్పు,నియోజక వర్గం నుండి నియోజకవర్గం మార్పు,పారం 8 ద్వారా డుప్లి కేట్,చనిపోయిన ఓటర్ తొలగింపు కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎన్నికలకు ఓటరు జాబితాను ప్రతిసారీ తాజాగా రూపొందించడం జరుగుతుందని, వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గానికి సంబందించి ఓటర్ నమోదు కు అర్హులైన పట్ట భద్రులు ఇది వరకు ఓటర్ గా నమోదైన ఓటర్ లు కూడా కొత్తగా పారం 18 ద్వారా విధిగా ఫిబ్రవరి 6 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఓటర్‌కు ..

ఓటరుగా నమోదు అయ్యేందుకు ఓటరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో సాధారణ నివాసి అయి ఉండాలని, 1 నవంబర్ 2023 అర్హత తేదీ కి మూడు సంవత్సరాల ముందు అనగా 1 నవంబర్ 2020 నాటికి ఓటర్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు డెసిగ్నేనేటెడ్ అధికారి,గెజిటెడ్ అధికారుల చే ధృవీకరణ చేయాలని అన్నారు. సాధారణ ఎన్నికలలో ఓటరుగా నమోదు అయిన వివరాలు అనగా ఎపిక్ నంబర్, పార్ట్ నంబర్ తదితర వివరాలు కూడా ఫారం 18 లో తెలపాలని పేర్కొన్నారు. ఓటర్ గా నమోదు గురించి ఓటర్ లకు ఈఅర్ఓ, ఏ ఈఅర్ఓ లు అవగాహన కలిగించాలని సూచించారు. ప్రతి వారం నియోజక వర్గాల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ జాబితా పై వివరించాలని అన్నారు. ఫిబ్రవరి 24 న ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురణ చేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 24 నుండి మార్చి 14 వరకు అభ్యంతరాలు వుంటే చేసుకో వచ్చని,మార్చి 29 లోగా విచారించి ఏప్రిల్ 4 న తుది జాబితా ప్రచురణ చేయ వచ్చని తెలిపారు.పట్టభద్రుల నియోజకవర్గానికి పట్ట భద్రుల నియోజక వర్గం ఓటర్ గా నమోదు దరఖాస్తులు ఏఅర్ఓలు పరిశీలించి నిబంధనల మేరకు నమోదు చేయాలని అన్నారు. దరఖాస్తులు సక్రమంగా రికార్డ్ నిర్వహణ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ తరాల పరమేశ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణను అందించారు.

పేద రోలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, మెడికల్ కళాశాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పౌష్టికాహార లోపం ఉన్న ప్రాంతాలను మండలలా వారీగా డాక్టర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు గుర్తించి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ లు పెంచాలని,ఆసుపత్రుల్లో సాధారణ కాన్పులు జరిగేలా డాక్టర్లు గర్భిణీ స్త్రీలకు అవసరమైన సూచనలు చేయాలన్నారు. 2024లో డెంగ్యూ కేసులు నమోదును తెలుసుకున్నారు.డెంగ్యూ, సీజనల్ వ్యాధుల నివారణకు క్షేత్రస్థాయిలో మున్సిపల్ అధికారుల భాగస్వామ్యంతో పారిశుద్ధ్య చర్యలు, ఫాగింగ్ వంటివి చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇండ్ల పరిసరాలలో మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఇప్పటికీ ప్రారంభం కాని సబ్ సెంటర్ భవనాలు నిర్మాణం,అంగన్ వాడి భవనాలు నిర్మాణం ప్రారంభించాలని ఆదేశించారు. సబ్ సెంటర్, జిల్లా కేంద్రంలో వృద్ధుల కోసం వృద్ధాశ్రమ స్థాపనకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ను కోరారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు హేమంత కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కొండల్ రావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమారి ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ సంక్షేమ,ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు వుంటే పరిష్కారం చేయాలని సూచించారు.ప్రభుత్వ భవనాల్లో ఉన్న వసతి గృహాల్లో విద్యుత్ ఆదా చేసేందుకు భవనాలు పై సోలార్ ప్యానెల్ లు ఏర్పాటు కు ప్రతి పాదనలు సమర్పించాలని కోరారు. నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి యువతీ,యువకులకు స్వయం ఉపాధి కల్పన కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పాం సాగు జిల్లాకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు.ముఖ్యంగా రిజర్వాయర్ లు, చెరువులు,నీటి వనరులు ఉన్న పట్టా భూముల్లో ఆయిల్ పామ్ సాగు కు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశం లో ఉద్యాన శాఖ అధికారి సంగీత లక్ష్మి, డిటిడిఓ రాజ్ కుమార్,ఎస్సి.కార్పొరేషన్ ఈడి.శ్రీనివాస్, బిసి.సంక్షేమ అధికారి ఖాజా నజీం అలీ, మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.

మినీ డైరీలు ఏర్పాటు చేయాలి

గురువారం తన ఛాంబర్ లో పశు సంవర్ధక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. మిని డైరీ లు ఏర్పాటు చేయాలన్నారు. 4 మండలాలను ఎంపిక చేసి గ్రూప్స్ వారీగా 100 పశువులను పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో మేకల, గొర్రెల పెంపకం గురించి చర్చించారు. జిల్లాలో కృష్ణపట్టి పరివాహక ప్రాంతంలో ఎక్కువగా మేకలు, గొర్రెలు పెంచుతారని, మాసం ఉత్పత్తి ఎక్కువగా జరుగుతుంది అని అధికారులు తెలిపారు. కుక్కల దాడులు జరగకుండా మున్సిపాలిటీ సమన్వయం తో చర్యలు తీసుకోవాలన్నారు. డాగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి సర్జరీ లు చేయాలని పశు వైద్యులు ఈ విషయం లో వారం లో ఒక రోజు కేటాయించాలన్నారు. వ్యాక్సినేషన్ ఫ్రీ గా అందించడం కోసం స్పెషల్ క్యాంపెయిన్ చేయాలన్నారు.

విద్యాశాఖ అధికారులతో సమావేశం...

అనంతరము విద్యాశాఖ అధికారులతో సమావేశమై కలెక్టర్ మాట్లాడారు. గ్రామాలలో పాఠశాల ల పరిస్థితి పై చర్చించారు. ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలలో వేనుకబడిన పాఠశాలలను గుర్తించి విద్యార్థులకు స్పెషల్ క్లాసెస్, డౌట్స్ క్లియర్, టెస్ట్ లు నిర్వహించి 100 శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.ఆశ్రయం లేని విద్యార్థులు, ఇంకా పేద విద్యార్థులు ఉంటే హాస్టల్స్ ఉంచి చదివించాలని అధికారులకు సూచించారు. 8 ట్రైబల్ చెంచు ప్రాంతాలలో పిల్లలకు ఏమి అవసరం ఉన్నవి ఆయా ప్రాంతాల్లో నీ పిల్లల స్తితి గతుల పై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.ఆ ప్రాంతం లో బడి ఉందా, ఉంటే మౌళిక సదుపాయాలు ఏమి ఉన్నవి. ఏమి అవసరం ఉన్నదో తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో పశు సవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, డీఈవో భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని అనాజిపురం మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీ సీట్లను నింపుటకు మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారని, ఆసక్తిగల వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి ప్రమీల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తును అనాజిపురం పాఠశాల కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. కాగా దరఖాస్తుకు వచ్చే నెల 22వ తారీఖు చివరి తేదీ అని, దరఖాస్తు చేసుకున్నవారికి ఏప్రిల్ 7న పరీక్ష నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు. విశాలమైన పాఠశాల భవనంలో కార్పొరేట్ స్థాయిలో అన్ని అత్యుత్తమ సదుపాయాలు కలిగి, ఉత్తమ ఉపాధ్యాయులతో ఉత్తమ బోధనను అందించడంతో ప్రతి సంవత్సరం 10వ తరగతిలో మంచి ఫలితాలను సాధిస్తున్నామని, అలాగే ఎన్ఎంఎంఎస్ ,ఎన్టిఎస్ఈ లాంటి పోటీ పరీక్షలకై ప్రతి సంవత్సరం విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇతర వివరాలకు https://telanganams.cgg.gov.in వెబ్సైట్ చూడాలని తెలిపారు. 9133033320, 7981046143 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఉపాధి కూలీలకు తీరని నష్టం

నవతెలంగాణ-చిలుకూరు

కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఉపాధి కూలీలకు తీరని నష్టం జరుగుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనంజయ నాయుడు అన్నారు గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈజీఎస్ కు ఆధార అనుసంధానం విరమించుకోవాలని ఉపాధి హామీ కూలీలకు పనుల కల్పనతో పాటు వేతనాలు చెల్లింపునకు జాబ్ కార్డ్స్ ఆధార్ అనుసంధానంతో చెల్లించాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశంలో కోట్లాదిమంది కూలీలకు తీరని నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆధార్ అనుసంధానం విధానాన్ని మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడియాల రాజు జిల్లా సహాయ కార్యదర్శి బి నర్సయ్య రైతు సంఘం నాయకులు రామశెట్టి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

స్వాతంత్ర సమయోధులు వడ్డె ఓబన్న జయంతిని గురువారం కలెక్టరేట్లోని బీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.నల్లగొండ మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి హాజరై ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కాజా నజీమ్ అలీ అప్సర్, మున్సిపల్ కౌన్సిలర్లు పున్న గణేష్, పబ్బు సందీప్, కొడుదుల యల్లంరాజు, వడ్డెర సంఘం నాయకులు చక్రహరి రామరాజు, బీసీ సంఘం అధ్యక్షులు దుడుగు లక్ష్మీనారాయణ, ప్రసన్నకుమార్, బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, బక్కతట్ల వెంకన్న యాదవ్, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వశిష్టలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని వశిష్ట పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు పాఠశాల చైర్మన్ పల్లా జోగి రెడ్డి సుప్రియ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణంలో చూడముచ్చట గొలుపే రంగవల్లులు వేసి ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణంలో హరిదాసు కీర్తనలతో పాటు భోగి మంటలు వేసి వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పళ్ళ సృజన్ రెడ్డి సుప్రియ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈ నెల 12న జిల్లా కేంద్రంలోని భద్రాద్రి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తహసీల్దార్ అంజిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ , లబ్దిదారులు హాజరుకావాలని కోరారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

పీఆర్‌టీయూ టీఎస్ చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ ఆర్డిఓ జగన్నాధ రావు క్యాలెండర్ ను ఆవిష్కరించారు.మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు 3 షార్,రేగట్టె రాజిరెడ్డి లు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో కేఎంవి జగన్నాధ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో అధికంగా చదువుకునే అవకాశం ప్రతి ఒక్కరికి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ కమిటీ అధ్యక్షులు మోటె సత్తయ్య ,రాష్ట్ర బాధ్యులు భీమిడి ఉపేందర్,కే.మాధవరెడ్డి,ఎస్.నరసయ్య,నాగమణి, శివ,కుమార్,జి మారయ్య మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ బి.విజయ్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ కమలాకర్ జిల్లా బాధ్యులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నార్కట్ పల్లి

మండల కేంద్రంలోని అమ్మనబోలు చౌరస్తా లో ఇండియన్ బ్యాంక్ పక్కన నూతనంగా 5 లక్షల రూపాయలు తో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు జడ్పీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్ లు ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి ముత్తయ్య, స్రవంతి, బింగి కొండయ్య, మాదాసు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్ ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ భూపాల్ రెడ్డి, నాయకులు పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ సిద్ధ గొని స్వామి గౌడ్, బింగి మహేష్ యాదవ్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సీఓఈ కళాశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభ కళాశాలలో (సిఓఈ) విద్యా సంవత్సరం 2024 – 25 ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు నల్గొండ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల కోఆర్డినేటర్ ఆకుల భిక్షమయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 38 సోషల్ వెల్ఫేర్ ప్రతిభా కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సిఈసి, గ్రూపులలో ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతిభా కళాశాలలో ఐఐటి, జేఈఈ, నీట్, ఎంసెట్, సిఎంఎ, క్లాట్ పరీక్షల కోసం ఉచిత శిక్షణ అందజేస్తామని తెలిపారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-చండూరు

స్థానిక సన్ షైన్ పాఠశాలలో సంక్రాంతి పండుగ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం చింతపల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పల్లెదనం ఉట్టి పడేలా విద్యార్థినులు రంగు రంగుల రంగవల్లులు, నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు చేస్తూ అలరించారు అనంతరం భోగిమంట నడుమ సంక్రాంతి గీతాలతో నృత్యాలు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందోత్సవాలా నడుమ ఘనంగా ముగిశాయి.

స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-హాలియా

చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతీయ యువజనుల స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద 161లో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న మాట్లాడారు. యువత అన్ని విషయాల్లో ధైర్యంగా తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో కార్యదక్షత తో మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య పల్ రెడ్డి నిర్మల మందా సైదులు రావు గౌతమ్ తుమ్మకొమ్మ రామకృష్ణ వడ్డా సునీత గారపాటి శ్యామలదేవి బీగల మల్లికార్జున్ యాదగిరి కొరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బిల్డింగ్ పెయింటర్ దార పాపారావు కుటుంబానికి సిఐటియూ ఆధ్వర్యంలో బిల్డింగ్ పెయింటర్స్ దాతల సహాయంతో 100 కేజీల బియ్యంను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు. డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకునేందుకు సంఘం పాటుపడాలన్నారు. కార్మికులు తప్పనిసరిగా సంక్షేమ బోర్డు గుర్తింపు కార్డు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి జిల్లా ఉపాధ్యక్షుడు బియ్యం నాయుడు, పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు మంద రాజుగారు, కోశాధికారి పాశం గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు వలపట్ల సురేందర్, సాయి కోశాధికారి బుజ్జిబాబు, నగేష్, ఎల్లమ్మ, కనకమ్మ, వినోదు,. పార్వతమ్మ, నందిపాడు నరేష్, నాగేందర్ సింగ్, అబ్దుల్ అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్ల గడువు పెంపు

నవతెలంగాణ-మిర్యాలగూడ

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ 2023–24 గాను కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్లో మూడు సంవత్సరాల డిగ్రీ బిఏ, బికాం, బీఎస్సీలలో అడ్మిషన్స్ పొందుటకు గడువు తేదీని ఈ నెల 31 వరకు పొడిగించినట్లు, దరఖాస్తు చేసుకోవచ్చని కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్(లెర్నర్ సపోర్ట్ సెంటర్) కో–ఆర్డినేటర్ యన్ కోటయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ గానీ, ఓపెన్ ఇంటర్ గాని, పాలిటెక్నిక్ డిప్లమా గాని, రెండు సంవత్సరాల ఐటిఐ ని పూర్తి చేసిన వారు డిగ్రీ ప్రవేశాలకు అర్హులని వివరించారు. పూర్తి వివరాల కోసం డా బిఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ను నెంబర్ 7382929640 ను సంప్రదించగలరని కోరారు.

సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కనుమరుగవుతున్న తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని సెయింట్ జాన్స్, శిష్య పాఠశాలల చైర్మన్ అలుగుబల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. గురువారం శిష్య పాఠశాలలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారులతో అలరించారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన మొదటి బహుమతి గెలుపొందిన మాధవి, నవ్య రెండో బహుమతి గెలుపొందిన వైష్ణవి, శ్రీవిద్య లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శిష్య పాఠశాల కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లిటిల్ ఫ్లవర్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

స్థానిక హౌజింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ఆటస్థలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వాహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్, వైస్ ప్రిన్సిపాల్ కె. కె. జీన్సీ జయరాజన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు రంగులతో వివిధ ఆకృతులలో ముగ్గులు వేసి తమ కళా ప్రతిభను చాటుకున్నారు. ఇటువంటి కళాత్మకమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, పిల్లల్లో సంస్కృతి సంప్రదాయాల పట్ల ఆసక్తి కనబరచే టట్లు కృషి చేసిన పాఠశాల యాజమాన్యాన్ని, ఇందుకు ప్రేరణ ను ఇచ్చిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఇట్టి పోటీలలో వలువురు ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలు గా వ్యవహారించారు. మంచి ప్రతిభ కనపరచిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ బహుమతులు అందించారు.

జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



మండలంలోని సపావత్ తండాలో శ్రీ దత్తాత్రేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఎస్ఐ సురేష్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులోకూడా రాణించాలని అన్నారు. గ్రామాలలో క్రీడలు పోటీలునిర్వహించడం వల్ల యువతను ఐక్యత పాటు నైపుణ్యతను కూడా కలిగిస్తాయని అన్నారు. ఈ పోటీలకు బహుమతి దాతలు ప్రథమ బహుమతి రూ.25 వేలు తావునాయక్, నగేష్ నాయక్, ద్వితీయ బహుమతి 15వేల రూపాయలు నెహ్రూ నాయక్, నాగు నాయక్, తృతీయ బహుమతి 10వేలు అమ్రు నాయక్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హరి ముని నాయక్, ఉపసర్పంచ్ బిక్కు నాయక్, భీమా నాయక్, హచ్చు నాయక్, స్వామి నాయక్, ముని, బాలు, జవహర్, హరి, నాగు, రంగా, జామ్లు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని, అందరికి శుభం కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ బంధనాదం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చండూరు: స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, సత్యనారాయణ మూర్తి, వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణవేణి హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-నార్కట్ పల్లి

మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని శ్రీకృష్ణవేణి హై స్కూల్ నందు గురువారం సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. ఈ సంక్రాంతి వేడుకల్లో గంగిరెద్దులాట బొమ్మల కొలువు ఎరకలి, నాంచార్యులు, నాంచారి , రంగవల్లి పతంగుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కళా ప్రదర్శనలు ప్రదర్శించారు.మన సంస్కృతి సాంప్రదాయాలు నైతిక విలువలు పాఠశాల స్థాయిలో నేర్పిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ మట్ట చెన్నయ్య గౌడ్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చైర్మన్ మట్ట సబితగౌడ్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గుండెపోటుతో పోలీస్ కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ-హాలియా

హాలియా మున్సిపాలిటీ అలీ నగర్ రెండో వార్డుకు చెందిన కబడ్డీ క్రీడాకారుడు, పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించే మొహమ్మద్ నజీర్ (38)ఈరోజు ఉదయం అకస్మాత్తుగా గుండె నొప్పితో నల్గొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగినది భౌతికయాన్ని తన స్వగృహమునకు తీసుకొచ్చిన తదనంతరం ప్రభుత్వ పరంగా పోలీస్ అధికారులచే గౌరవ వందనం చేసి ఘనంగా నివాళులు అర్పించారు.

నేడు సమాచారహక్కు వికాస సమితి రాష్ట్ర మహాసభ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

సమాచార హక్కు వికాస సమితి 8వ రాష్ట్ర మహాసభ 12న హైదరాబాద్ లోని బీజేఆర్ ఆడిటోరియంలో జరుగుతుందని మిర్యాలగూడ మండలశాఖ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎండి కలీం, ఎండి సల్మాన్ లు గురువారం తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షులు యరమాద కృష్ణా రెడ్డి, గౌరవ అధ్యక్షులు కాచం సత్యనారాయణ గుప్తల ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి ఆచార్య కోదండరాం, ఆర్టీఐ మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలనీ కోరారు.

న్యూకిడ్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్ కాలనీ న్యూ కిడ్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. విద్యార్థులు రైతుల వేషధారణలో ఆకట్టుకున్నారు.అనంతరం సంక్రాంతి పండుగలపై డాన్సులు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నరసింహ, ఉపాధ్యాయులు రజియా, మంగాదేవి ,హుస్సేన్ బి, నాగమణి, మల్లికా, స్నేహలత ,నిహారిక, నాగరాజు ,హసీనా, మరియం, విజయ్, పుష్ప, ఈ దయ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ మోడల్ స్కూల్‌లో 2024 సంవత్సరంలో ఆరవ తరగతి ప్రవేశాలకు గాను జనవరి 12 నుండి 22వ తేదీ వరకు ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని నాంపల్లి (పెద్దాపురం) మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కవిత తెలియజేశారు. అదేవిధంగా ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలి ఉన్న ఖాళీల కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ముగిసిన పీఏసీఎస్ చైర్మెన్ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మెన్ ఎన్నిక గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి 11 మంది డైరెక్టర్లు హాజరు కాగా పదిమంది ఏనుగు రఘుమారెడ్డి కి అనుకూలంగా ఓటు వేశారు నూతన చైర్మన్ గా ఎన్నికైన రఘుమారెడ్డిని సర్పంచ్ దేశ బోయిన మల్లమ్మ పాపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలువలు కట్టి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సీఐ మహేష్ పర్యవేక్షణలో ఎస్సై ఇరుగు రవి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి

నవతెలంగాణ-నాంపల్లి

టీఎస్‌యూటీఎఫ్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం సావిత్రిబాయి పూలే 193 జయంతి ఉత్సవాలను స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడారు. అనంతరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఏ కవిత, ఉపాధ్యాయురాలు ఏకే సునీత, జి శ్వేత, పర్వీన్ సుల్తానా, ఎస్ రేఖ, ఎం స్వాతి, టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యక్షురాలు కొండమీది కృష్ణవేణిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్ కుమార్, పెద్దాపురం సర్పంచ్ జల్లల యాదమ్మ సైదులు, కార్యదర్శులు మెహతాబ్ గని, రజియుద్దీన్, రవి, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

సాహితీ సౌరభాలు వెదజల్లిన రాచకొండ సామ్రాజ్యం

నవతెలంగాణ-నల్గొండ టౌన్

నేడు శిధిలాల్లో ఒదిగిన రాచకొండ సామ్రాజ్యం ఒకప్పుడు వైభవోపేతంగా విలసిల్లిందని ప్రముఖ చరిత్ర పరిశోధకులు, సాహితీవేత్త డా.సంగనభట్ల నరసయ్య అన్నారు. సృజన సాహితీ ఆధ్వర్యంలో రాచకొండ సామ్రాజ్యం సాహిత్య సేవ అనే అంశంపై గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన సాహిత్య ఉపన్యాసానికి ప్రధాన వక్తగా విచ్చేసి ప్రసంగించారు. ప్రముఖ యోగా గురువు మాదగాని శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంగనభట్ల నరసయ్య మాట్లాడుతూ రాచకొండ ప్రభువులు గొప్ప పాలకులేగాక కవులుగా సాహిత్యంలో విశిష్టమైన గ్రంథాలను రచించారన్నారు. శ్రీనాథ కవి, పోతన వంటి మహాకవులకు ఆశ్రయమిచ్చి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేయడంలో కీలక భూమికపోషించారన్నారు. ఈ కార్యక్రమంలో సృజన సాహితీ అధ్యక్ష, కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, డా. సాగర్ల సత్తయ్య, డా. బెల్లి యాదయ్య, శీలంభద్రయ్య, భూతం ముత్యాలు, మంచిరాజు లక్ష్మీనరసింహారావు సిలివేరు లింగమూర్తి, కోమటి మధుసూదన్, బక్క పిచ్చయ్య, ఎన్. బీమార్జున్ రెడ్డి, బండారు శంకర్, సుదీర్, నందిభట్ల శంకరయ్య, రఘువీర్ ప్రతాప్, పగిడిపాటి నరసింహా తదితరులు పాల్గొన్నారు.

'వెటర్నరీ డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల మండల కేంద్రంలో వెటర్నరీ హాస్పిటల్‌కు వారానికి రెండు రోజులు మాత్రమే వెటర్నరీ డాక్టర్ హాజరవుతున్నారని మిగతా ఐదు రోజులు విధులకు హాజరు కావడం లేదని తక్షణమే ప్రభుత్వం వెటర్నరీ డాక్టర్ బాలకృష్ణపై చర్యలు తీసుకోవాలని తెరట్టుపల్లి ఎంపీటీసీ గొరిగి సత్తయ్య అన్నారు. గురువారం గట్టుపల్ మండల కేంద్రంలో ఉన్న వెటర్నరీ హాస్పిటల్‌ని వారు సందర్శించి మాట్లాడారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్ పై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అతని స్థానంలో మరొక డాక్టర్ను నియమించి, ఈ ప్రాంత మూగ జీవాలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

వైభవంగా కళాశాల వార్షికోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల కేంద్రము లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కళాశాల వార్షికోత్సవం వైభవంగా జరిగింది. ఈవార్షికోత్సవ కార్యక్రమానికి నల్గొండ జిల్లా డిఐఈ డి దస్రు నాయక్ పాల్గొని మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ ముహమ్మద్ ఇస్మాయిల్ కళాశాల నివేదికను వెల్లడించారు. ఈ వార్షికోత్సవంలో చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భాను నాయక్ నల్గొండప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్ నల్గొండ ప్రభుత్వ వృత్తి విద్యయ జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్గోపాల్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు నడింపల్లి వెంకటేశ్వర్లు, నేమలుల్తాన సీమా ఛేగం, సంజీవ్ ప్రకాశ్, తేజశ్వని, సంతోషికారాణి, యం. అంజిబాయి,ఆస్మా, వి. వెంకటేష్, యామిని, కళాశాలఅభివృద్ధి సభ్యులు గంట హిమవంత రెడ్డి, గంట శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు

దొంగతనం కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

నవతెలంగాణ నకిరేకల్



మండలంలోని చందుపట్ల గ్రామంలో జరిగిన ఓ దొంగతనం కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు నకిరేకల్ సీఐ రాజశేఖర్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నల్లగొండ మండలం రాములబండకు చెందిన రామకృష్ణ, కట్టంగూరు మండలం కలిమేర గ్రామానికి చెందిన మేడి విజయ్ కుమార్, తిప్పర్తి మండల కేంద్రానికి చెందిన గార్లపాటి రాంబాబు పలు కేసులలో అరెస్టై నల్లగొండ జైలులో కలుసుకున్నారు. ఈనెల 4 న వారు విడుదలయ్యారు. పథకం ప్రకారం 7 న నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో గల ఆలకుంట్ల వెంకటేశ్వర్లు ఇంట్లో దొంగతనానికి పాల్పడి మూడు తులాల బంగారహారం, చెవి బుట్టాలు, కాళ్ల వెండి పట్టీలు అపహరించి నలగొండలోని దేవరకొండ రోడ్డులోనున్న ముత్తూట్ ఫైనాన్స్ లో రూ .65 వేలకు కుదువ పెట్టారు. వాటిని ముగ్గురు సమానంగా పంచుకొని జల్సాలు చేశారన్నారు. నూతన టెక్నాలజీ ద్వారా సూర్యాపేట వైపు వెళ్తున్న నేరస్తులను పట్టుకున్నట్లు వివరించారు. వారి నుండి హెూండా యాక్టివా, నాలుగు సెల్ ఫోన్లు, గోల్డ్, సిల్వర్, దొంగతనానికి ఉపయోగించిన ఇనుప రాడ్డు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ముగ్గురిని కోర్టులో హాజరు పరిచినామని వివరించారు. 48 గంటలలో కేసును చేదించిన ఎస్ఐలు సుధీర్ కుమార్, గోపికృష్ణ, కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, మధుకర్ టీంను సిఐ అభినందించారు.

యాదవ సమాజం సంఘటితం కావాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో రూపొందించబడిన 2024 నూతన కాలమానిని పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన యాదవ సంఘం భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి, మలగం రమేష్, చల్ల నాగమ్మ వెంకన్న యాదవ్ మాట్లాడుతూ సమాజంలో వ్యక్తుల కన్నా సంఘం ముఖ్యమని సంఘం అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సమాజం అభివృద్ధి జరగాలంటే ప్రజలు చైతన్యవంతం కావాలని ఆ ప్రజలు చైతన్యవంతం అయ్యి సంఘటితం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకన్న యాదవ్, మట్టపల్లి సైదులు యాదవ్, అర్జున్ రావు యాదవ్, మిర్యాలగూడ డివిజన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ్, పసుల కాశి యాదవ్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్ కొర్ర పిడత లింగరాజు, గంగుల బిక్షం యాదవ్, బొడ్డు నందకిషోర్, బచ్చనబోయిన మహేష్, గాలం వెంకన్న, కుర్ర లింగయ్య యాదవ్, చిర్ర మల్లయ్య యాదవ్ పుట్టపాక శ్రీనివాస్, చిలుకల మురళి, రొండి శ్రీనివాస్ యాదవ్,జవ్వాజి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నవ తెలంగాణ నకిరేకల్

నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గార్లపాటి అరవింద్ రెడ్డి శోభా రెడ్డి కుమారుడు సాయినాథ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం పట్టణంలోని వివియం పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్షుడు వంటిపాక సోమేశ్, డిసీ సభ్యులు మారేడు చంద్రశేఖర్ శెట్టి, ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, ప్రతినిధులు కందాల వెంకటరెడ్డి, సూదిరెడ్డి బాబురెడ్డి, రేకి రెడ్డి రవీందర్ రెడ్డి, బి వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర భద్రయ్య, ఉపాధ్యాయుడు రామయ్య పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-నకిరేకల్

2023-24 విద్యా సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నెక్స్ జెన్ ఐఐటి ఫౌండేషన్‌లో భాగంగా నిర్వహించిన వివిధ పరీక్షలలో ఏవీఎం పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రతిభలో భాగంగా బంగారు పతకాలు సాధించారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు, విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పెద్దగూడెం జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలోగురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పల్లెదనం ఉట్టి పడేలా 60 మంది విద్యార్థులు,విద్యార్థినులు రంగు రంగుల రంగవల్లులు, నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు చేస్తూ అలరించారు.ఈ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు జనవరి 26 న బహుమతుల ప్రధానం చేస్తామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అనంతరం భోగిమంట నడుమ సంక్రాంతి గీతాలతో నృత్యాలు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందోత్సవాలా నడుమ ఘనంగా మూశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, అశోక్, గుంటుక రామాంజి రెడ్డి, గౌసోద్దీన్, సుదర్శన్, దేవేందర్, కరుణ, గ్రామస్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల కేంద్రంలోని మర్రిగూడ-3 అంగన్వాడి కేంద్రంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.చిన్నారులు తమ బుడిబుడి చేతులతో ముగ్గులకు రంగులను అద్దుతూ,గాలిపటాలను ఎగరవేసి, ఆటపాటలతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యశోద,అంగన్వాడి టీచర్లు రమా,లక్ష్మి చిన్న పిల్లల తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.



తాటిచెట్టుపై నుంచి పడిన గీత కార్మికుడు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తాటిచెట్టి పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. మిర్యాలగూడ మండలంలోని తక్కెలపాడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు గీత కార్మికుడు నర్సింగుల సోమయ్య గురువారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారి కింద పడ్డారు. తీవ్ర గాయాలు కావడంతో పాటు దవడ, ఎముకలు విరిగిపోయాయి. చికిత్స నిమిత్తం మిర్యాలగూడలోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఎక్స్గ్రేషియా చెల్లించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ సీతారాములు డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ వెంకన్న, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు గబ్బిలాల సోమయ్య, గుండు నాగయ్య, గజ్జి శేఖర్, గోవుల రామయ్య, తదితరులు ఉన్నారు.

మిగిలిన సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 6, 7, 8 వ తరగతిలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆర్సిఓ శకినా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. www.mjptbcwreis.telangana.gov.in ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

మృతుని బంధువులకు అన్నదానం

నవ తెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని దంజీ లాల్ తండాలో గ్రామానికి చెందిన రామావత్ భద్య నాయక్ అనారోగ్యంతో మృతి చెందడంతో వీరి కుటుంబం పేద కుటుంబం కావడంతో స్థానిక సర్పంచ్ లలితా భీమ్ సింగ్ నాయక్ దంపతులు తన సొంత ఖర్చులతో వృద్ధుని దహన సంస్కారాల అనంతరం బంధువులకు కుటుంబ సభ్యులకు అన్నదానం చేసి పెద్ద మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు సర్పంచ్ని అభినందించారు.